CIRCULATED IN HYDERABAD, SIDDIPET, SANGAREDDY, KARIMNAGAR, WARANGAL, KAMMAM, NIZAMABAD, MAHABOOBNAGAR, KURNOOL, VIJAYAWADA, GUNTUR, RAJAHMUNDRY, VIZAG.



- స్వయంగా ఫోన్ చేసి తెలిపిన ప్రధాని మోడీ
- అద్వానీ దేశసేవలను స్మరించిన ప్రధాని
- దేశ రాజకీయాల్లో అరుదైన ముద్ర వేసిన నేత
- అయోధ్య రథయాత్రతో రాజకీయాలను మలుపుతిప్పిన సారథి

2వ పేజీలో...

### భాజాపా అగ్రనేత అద్వానీకి

# భారతరత్న

న్యూఢిల్లీ, : రాజకీయ కురువృద్ధుడు, భాజపా అగ్రనేత ఎల్.కె. అద్వానీకి అరుదైన గౌరవం దక్కింది. కేంద్ర ప్రభుత్వం ఆయనను దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'భారతరత్న తో సత్కరించింది. ఈ విషయాన్ని ప్రధాని నరేంద్రమోదీ శనివారం 'ఎక్స్ (ట్విటర్)' వేదికగా వెల్లడించారు. వాజ్‌పేయి తరవాత భారతరత్న అందుకున్న నేతగా అద్వానీ గౌరవం దక్కించుకున్నారు. దేశాభివృద్ధిలో అద్వానీ పాత్ర కీలకమని కొనియాడారు.'అద్వానీజీని భారతరత్న పురస్కారంతో గౌరవించనున్నాం. ఆయనతో ఫోన్‌లో మాట్లాడి శుభాకాంక్షలు తెలిపానని అన్నారు. ఈ తరానికి చెందిన గొప్ప రాజనీతిజ్ఞులలో ఆయన ఒకరు. దేశాభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయం. క్షేత్రస్థాయి నుంచి జీవితాన్ని ప్రారంభించి.. ఉప ప్రధానిగా దేశానికి సేవ చేశారు. పార్లమెంటర్‌లో ఆయన అనుభవం మనకు ఎన్నటికీ ఆదర్శప్రాయం. అద్వానీజీ సుదీర్ఘ రాజకీయ జీవితం నుంచి మనం ఎన్నో నేర్చుకోవచ్చు. జాతి ఐక్యత, సాంస్కృతిక పునరుజ్జీవనాన్ని పెంపొందించే దిశగా అసమాన కృషి చేశారు.



2వ పేజీలో...

### ఎమ్మెల్యేల కొనుగోళ్లపై

# ఆధారాలు ఇవ్వాలి

- ఆధారాలు బయటపెట్టాలని బిజెపి ఫిర్యాదు
- సిఎం కేజ్రీవాల్ నివాసానికి క్రైమ్ బ్రాంచ్ పోలీసులు
- ఆప్‌ను టార్గెట్ చేశారని ఆరోపిస్తున్న కేజ్రీవాల్

న్యూఢిల్లీ, : అమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఇంటికి ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు వెళ్లారు. తమ పార్టీ ఎమ్మెల్యేలను బీజేపీ కొనేందుకు ప్రయత్నిస్తోందని కేజ్రీవాల్ చేసిన ఆరోపణల నేపథ్యంలో.. అందుకు ఆధారాలు ఇవ్వాలని సీఎంను పోలీసులు కోరనున్నారు. ఈ మేరకు స్వయంగా సీఎంకు నోటీసులు అందజేసేందుకు కేజ్రీవాల్ అధికారిక నివాసానికి శనివారం ఉదయం చేరుకున్నారు. తమ పార్టీ ఎమ్మెల్యేలను బీజేపీ ప్రలోభాలకు గురి చేస్తోందంటూ కేజ్రీవాల్ ఇటీవలే సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఏడుగురు ఎమ్మెల్యేలకు ఒక్కొక్కరికి రూ.25 కోట్లు చెప్పున ఆఫర్ చేసిందంటూ సోషల్ మీడియా వేదికగా తీవ్ర విమర్శలు చేశారు. ఈ ఆరోపణలపై బీజేపీ నేతలు జనవరి 30వ తేదీన ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యేల ప్రలోభాల వ్యవహారంలో ఆధారాలు ఇవ్వాలని కోరుతూ కేజ్రీవాల్‌కు నోటీసులు ఇచ్చేందుకు ఢిల్లీ క్రైం బ్రాంచ్ పోలీసుల బృందం శుక్రవారం రాత్రి సీఎం నివాసానికి వెళ్లింది. సుమారు గంటపాటు వేచి చూసి.. చివరికి నోటీసులు ఇవ్వకుండానే పోలీసులు వెనుదిరిగారు. నోటీసులు తీసుకునేందుకు కేజ్రీవాల్ నిరాకరించారని పోలీసులు తెలిపారు. అయితే, నోటీసులు తీసుకునేందుకు ఆప్ అధినేత సిద్ధంగా ఉన్నా ఇవ్వకుండా వెళ్లిపోయారని సీఎం కార్యాలయ వర్గాలు తెలిపాయి. సీఎంతో పాటు మంత్రి అతిషి ఇంటికి కూడా పోలీసులు వెళ్లారు. మంత్రి అతిషి మాత్రం అందుబాటులో లేరని తెలిపారు.



2వ పేజీలో...

### తెలంగాణ రాకుంటే రేవంత్

# ఎక్కడ?

- తెలంగాణ కోసం కెసిఆర్ చేసిన త్యాగాలు మరిచారా
- దేశంలో అత్యంత సంస్కారహీనమైన నేత రేవంత్
- భద్రాచలం బిఆర్ఎస్ సమీక్షలో హరీష్ రావు విమర్శలు

భద్రాచలం యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వెనకడుగు వేస్తే తెలంగాణ వచ్చేదా అని బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎమ్మెల్యే టీ హరీశ్ రావు అన్నారు. తెలంగాణ రాకపోతే రేవంత్ సీఎం అయ్యేవాడా అని ప్రశ్నించారు. శనివారం ఆయన భద్రాచలం పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ.. దేశంలోనే అత్యంత సంస్కారహీనమైన సీఎం రేవంత్ రెడ్డి అని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ నేతలు నోరు తెరిస్తే అబద్ధమేనని హరీశ్ రావు ఆరోపించారు.

అసెంబ్లీలోనూ అబద్దాలే.. ఆదిలాబాద్ లోనూ అబద్దాలేనని అన్నారు. ఆదిలాబాద్ జిల్లాకు నాలుగు మెడికల్ కాలేజీలు ఇచ్చింది బీఆర్ఎస్సే అని గుర్తు చేశారు. కాంగ్రెస్ తెచ్చిన మార్పు సున్నా అని హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలకు తిట్ల పురాణం తప్ప చేసిందేమీ లేదన్నారు. ఇదేనా కాంగ్రెస్ పార్టీ తెచ్చిన మార్పు అని నిలదీశారు. రాష్ట్రంలో తిరోగమనం మొదలైందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు.



### కాంగ్రెస్ రాగానే

2వ పేజీలో...

# కరెంట్ పోతోంది

- గత పదేళ్లలో కరెంట్ పోయిన దాఖలా లేదు
- గ్రామీణ ఓటర్లు మోసపోయి కాంగ్రెస్‌కు ఓటేశారు
- హైదరాబాద్ ప్రజలు అభివృద్ధి చూసి ఆదరించారు
- కూకట్‌పల్లి సమీక్షలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటిఆర్

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03: హైదరాబాద్ నగరంలో జరిగిన అభివృద్ధి చూసి గ్రేటర్‌లో బీఆర్ఎస్‌కు ప్రజలు పట్టం కట్టారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అయితే మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. గ్రామీణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు నమ్మారని కేటీఆర్ ఆరోపించారు.

### ఐఎన్ఎస్ సంధాయక్ జాతికి అంకితం లాంఛనంగా ప్రారంభించిన రక్షణమంత్రి రాజ్‌నాథ్

విశాఖపట్నం యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03: భారత నావికాదళం రోజురోజుకూ మరింత పటిష్టంగా మారుతుందని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. హిందూ మహాసముద్రం, ఇండియన్ పసిఫిక్ ప్రాంతంలో ఏదైనా సంభవిస్తే, మొదటగా స్పందించేది మన ఇండియన్ నేవీ అని వెల్లడించారు. విశాఖపట్నంలో పర్యటిస్తున్న సందర్భంగా ఐఎన్ఎస్ సంధాయక్ ను రాజ్‌నాథ్ సింగ్ జాతికి అంకితమిచ్చారు. నావల్ డాక్‌యార్డ్‌లో రాజ్‌నాథ్ సింగ్ ఐఎన్ఎస్ సంధాయక్‌ను శనివారం ప్రారంభించారు.




2వ పేజీలో...

### మరింత పటిష్టంగా

# భారత నావికా దళం



2వ పేజీలో...

### కరీంనగర్ లోనే కేసీఆర్

# మకాం

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03: భారత రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణకు పదేళ్లపాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఇక తన మకాం కరీంనగర్‌కు మార్చబోతున్నారా.. అక్కడి నుంచే పార్టీని నడిపించబోతున్నారా? ఎంపీ ఎన్నికలు అయ్యే వరకు కరీంనగర్ కేంద్రంగానే పనిచేయబోతున్నారా? అంటే అవుననే సమాధానం వస్తోంది గులాబీ భవన్ నుంచి. అసెంబ్లీ ఎన్నికల్లో పరాభవం నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటాలని బీఆర్ఎస్ చూస్తోంది. ఈ ఎన్నికల్లో కూడా గత సీట్లకన్నా తగ్గితే పార్టీ ఉనికే ప్రశ్నార్థకం అవుతుందని గులాబీ నేతలు గుబులుగా ఉన్నారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ వ్యూహాత్మకంగా తన మకాం ఉత్తర తెలంగాణకు మార్చాలని చూస్తున్నట్లు తెలుస్తోంది.కరీంనగర్ ఉద్యమాల గడ్డ. బీఆర్ఎస్‌కు కంచుకోట. 2014, 2018 ఎన్నికల్లో 13 స్థానాలు ఉన్న ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 12 బీఆర్ఎస్ గెలిచింది. కానీ 2023లో కాంగ్రెస్‌కు 13 స్థానాల్లో 10 చోట్ల ఓడిపోయింది. కేవలం జగిత్యాల, కరీంనగర్, హుజూరాబాద్‌లో విజయం సాధించింది.



### ప్రభుత్వ ఉద్యోగుల ప్రాణాలకు

# రక్షణ ఏది

2వ పేజీలో...

- తాసిల్దార్ రమణయ్య హత్య దారుణం
- రాష్ట్రంలో వైసిపి అక్రమాలకు బలవుతున్న ఉద్యోగులు
- ఉద్యోగులకు టిడిపి అండగా ఉంటుందన్న లోకేశ్
- హత్యను తీవ్రంగా ఖండించిన అచ్చన్నాయుడు

అమరావతి యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03: వైసీపీ నేతల అవినీతి, అక్రమాలు, వేధింపులతో ప్రభుత్వ ఉద్యోగులు ప్రాణాలు కోల్పోవడం విచారకరమని తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆందోళన వ్యక్తం చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నుంచీ సాగిస్తున్న అవినీతి, అరాచక పాలనకు వందలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు బలయ్యారన్నారు.

తెలిపారు. 'భారతరత్న గౌరవం అందుకోబోతున్న ఎల్‌కే అద్వానీతో నేను మాట్లాడి అభినందనలు తెలిపాను. మన కాలంలో అత్యంత గౌరవనీయులైన రాజనీతిజ్ఞులలో ఆయన ఒకరు. దేశాభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమైనది. అద్వానీ జీవితంలో క్షేత్రస్థాయిలో పని చేయడం మొదలుపెట్టి ఉప ప్రధానమంత్రిగా దేశానికి సేవ చేసే అత్యున్నత స్థాయికి ఎదిగారు. మన హోంమంత్రిగా కూడా సేవలు అందించారు. పార్లమెంట్‌లో ఆయన అడుగులు ఎల్లప్పుడూ ఆదర్శప్రాయ మైనవి, గొప్ప దూరదృష్టితో నిండి ఉన్నాయి' అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ఎల్‌కే అద్వానీకి భారతరత్న అవార్డును ప్రదానం చేయడం తనకు చాలా భావోద్వేగభరితమైన క్షణమని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఎల్‌కే అద్వానీతో ఉన్న రెండు ఫొటోలను ప్రధాని షేర్ చేశారు. అద్వానీ దశాబ్దాల పాటు ప్రజా జీవితంలో పారదర్శకత, సమగ్రతతో సేవలు అందించారని కొనియాడారు. తిరుగులేని నిబద్ధత, రాజకీయ నైతికతలతో ఆదర్శప్రాయమైన ప్రమాణాలను నెలకొల్పారని ప్రధాని మోదీ ప్రశంసించారు. జాతీయ ఐక్యత, సాంస్కృతిక పునరుజ్జీవనం వాజ్‌పేయి సారథ్యంలోని సంకీర్ణ ప్రభుత్వం తొలిసారి అధికారంలోకి వచ్చిన 90వ దశకంలో బీజేపీ ఎదుగుదల కోసం ఎల్‌కే అద్వానీ విశేష కృషి చేశారు. 2002-04 వరకు అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలోని మంత్రివర్గంలో ఉప ప్రధానిగా దేశానికి సేవలు అందించారు. అద్వాణీ పూర్తి పేరు లాల్ కృష్ణ అద్వాణీ. 1927 నవంబరు 8న అవిభక్త భారత్‌లోని కరాచీ లో జన్మించారు. అక్కడే సెయింట్ పాట్రిక్స్ హైస్కూల్‌లో పాఠశాల విద్యను అభ్యసించారు. పాక్‌లోని హైదరాబాద్‌లో గల డీజీ నేషనల్ కాలేజీలో న్యాయవిద్యను పూర్తి చేశారు. 1941లో తన పద్నాలుగేళ్ల వయసులో ఆయన ఆరెస్సెస్‌లో చేరారు. 1947లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కరాచీ విభాగం కార్యదర్శిగా విధులు నిర్వర్తించారు. దేశ విభజన తర్వాత భారత్‌కు వలస వచ్చిన అద్వాణీ.. రాజస్థాన్‌లో సంఘ్ ప్రచారక్‌గా పనిచేశారు. 1957లో దిల్లీకి వెళ్లి జన్‌సంఘ్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. 1966లో దిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ మధ్యంతర ఎన్నికల్లో విజయం సాధించారు. 1967లో దిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ అధ్యక్షుడిగా గెలిచారు. 1970-72లో తర్వాత వాజ్‌పేయితో కలిసి 1980 ఏప్రిల్ 6న భారతీయ జనతా పార్టీని స్థాపించారు. 1982లో మధ్యప్రదేశ్ నుంచి మూడోసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 1996లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భాజపా అతిపెద్ద పార్టీగా అవతరించింది. వాజ్‌పేయి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. కానీ, ఆ ప్రభుత్వం 13 రోజులకే కూలిపోయింది. ఆ తర్వాత 1998లో మిత్రపక్షాలతో కలిసి భాజపా మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. 1999లో జరిగిన ఎన్నికల్లో గాంధీనగర్ లోక్‌సభ స్థానం నుంచి అద్వాణీ గెలిచారు. 2004 ఎన్నికల్లో భాజపా ఓటమిపాలవ్వడంతో అద్వాణీ ప్రతిపక్ష నాయకుడిగా నియమితులయ్యారు. లోక్‌సభలో సుదీర్ఘకాలం పాటు ప్రతిపక్ష నేతగా పనిచేశారు. 2009 ఎన్నికల్లో భాజపా ప్రధాని అభ్యర్థిగా పోటీచేశారు. కానీ, ఆ ఎన్నికల్లో కాషాయ దళం ఓడిపోయింది. 2014లో మరోసారి గాంధీ నగర్ నుంచి గెలుపొందిన అద్వాణీ.. 2019 నుంచి క్రియాశీల రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉంటున్నారు. అద్వానీకి భారతరత్న ప్రకటనతో బిజెపి శ్రేణుల్లో ఆనందోత్సాహం వెల్లివిరిసాయి.

అధికారులు వెల్లడించారు. జోర్డాన్‌లోని అమెరికా సైనిక క్యాంప్‌పై ఇటీవల డ్రోన్ దాడి జరిగిన విషయం తెలిసిందే. ఇందులో ముగ్గురు అమెరికా సైనికులు మృతిచెందగా, సుమారు 40 మంది గాయపడ్డారు. స్థానిక కాలమానం ప్రకారం శుక్రవారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో ఈ దాడులు జరిగినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ పేర్కొంది. అమెరికన్లకు ఎవరైనా హాని కలిగిస్తే, తాము తగిన సమాధానం ఇస్తామని ఈ దాడుల తరువాత అమెరికా అధ్యక్షుడు బైడెన్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గత ఆదివారం జోర్డాన్‌లో ఇరాన్ మద్దతుగల ఉగ్రవాద గ్రూపులు జరిపిన డ్రోన్ దాడిలో ముగ్గురు అమెరికా సైనికులు మరణించారని ఆయన చెప్పారు.

# ఎమ్మెల్యేల కొనుగోళ్లపై ఆధారాలు ఇవ్వాలి

మొదటిపేజీ తరువాయి...

ఈ నేపథ్యంలో శనివారం ఉదయం మరోసారి ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ బృందం సీఎం నివాసానికి వెళ్లింది. ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వాన్ని బిజెపి టార్గెట్ చేస్తోంది. ఇప్పటికే మనీలాండరింగ్ కేసులో కేంద్ర ప్రభుత్వం ఆప్ మంత్రులైన సత్యేందర్ జైన్, మనీష్ సిసోడియాను అరెస్టు చేసి జైలులో ఉంచింది. ఇప్పుడు ఆ రాష్ట్ర సిఎంనే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఇడి ద్వారా సమన్లు జారీ చేస్తోంది. మద్యం కుంభకోణం కేసులో పలుసార్లు కేజ్రీవాల్‌కి ఇడి సమన్లు జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే ఇడి విచారణకు హాజరయ్యేం దుకు కేజ్రీవాల్ నిరాకరిస్తున్నారు. ఇదిలా ఉంటే.. మరోవైపు శనివారం ఉదయం ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్‌కి చెందిన పోలీసుల బృందం కేజ్రీవాల్ ఇంటికెళ్లింది. ఇటీవల ఆప్ ఎమ్మెల్యేలను బిజెపి కొనేందుకు ప్రయత్నిస్తుందని కేజ్రీవాల్ తీవ్రంగా విమర్శించారు. ఈ ఆరోపణలపై క్రైమ్ బ్రాంచ్ బృందాలు నోటీసులివ్వడానికి శుక్రవారం ఢిల్లీ సిఎం, ఆప్ మంత్రి అతిషి ఇళ్లకు కూడా వెళ్లాయి. అయితే కేజ్రీవాల్ ఇంటి అధికారులు ఈ నోటీసును స్వీకరించడానికి నిరాకరించారు. అతిషి మాత్రం క్రైమ్ బ్రాంచ్ బృందాలు ఇంటికి వెళ్లే సమయానికి ఆమె ఇంట్లో లేరని మీడియా పేర్కొంది. అయితే ఈ నోటీసును కేజ్రీవాల్‌కు వ్యక్తిగతంగా ఇచ్చేందుకు క్రైమ్ బ్రాంచ్ భావిస్తున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. కాగా, కేజ్రీవాల్ ఆప్ ఎమ్మెల్యేలను బిజెపి కొనడానికి చూస్తోందని విమర్శించిన తర్వాత ఆయన వ్యాఖ్యలపై బిజెపి నేతలు తీవ్రంగా మండిపడ్డారు. 'కేజ్రీవాల్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. కేజ్రీవాల్ అబద్ధం వెనుక ఉన్న నిజం ఇప్పుడు బట్టబయలు కానుది. అతను అబద్ధం చెప్పలేదు. విచారణ నుండి తప్పించుకోలేడు' అని ఢిల్లీ బిజెపి చీఫ్ వీరేంద్ర సచ్‌దేవా అన్నారు. కేజ్రీవాల్ చేసిన ఆరోపణలకు సంబంధించి ఆధారాలు చూపాలని.. ఆయన నిరాధారమైన ఆరోపణలు చేశారని సచ్‌దేవా అన్నారు. ఆప్ నేతలు తీవ్రమైన ఆరోపణలు చేశారని ఢిల్లీకి చెందిన బిజెపి నేతలు ఆ రాష్ట్ర పోలీస్ కమిషనర్ సంజరు అరోరాకు ఫిర్యాదు కూడా చేశారు. బిజెపిలో చేరేందుకు..తమ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ఆప్‌కు చెందిన ఏడుగురి ఎమ్మెల్యేలకు ఒక్కొక్కరికి రూ.25 కోట్లు చొప్పున బిజెపి ఆఫర్ చేసిందని గతవారం కేజ్రీవాల్ ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఎలక్షన్స్ సమయంలో బిజెపి 'ఆపరేషన్ లోటస్ 2.0' ప్రారంభించిందని ఆ రాష్ట్ర విద్యుత్‌శాఖామంత్రి అతిషి విమర్శించారు. గతేడాది కూడా ఆప్ ఎమ్మెల్యేలను ప్రలోభ పెట్టేందుకు బిజెపి యత్నించింది. కానీ ఆ ప్రయత్నాలు విఫలయ్యాయని అతిషి నొక్కి చెప్పారు.

# మరింత పటిష్టంగా భారత నావికా దళం

మొదటిపేజీ తరువాయి...




అనంతరం రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. ఇండియన్ నేవీ సామర్థ్యాన్ని, వాటి ప్రతిభను, ధైర్య సాహసాలను మెచ్చుకున్నారు. హిందూ మహాసముద్రం, ఇండో పసిఫిక్ ప్రాంతంలో భారత నావికాదళం ఇప్పుడు మరింత పటిష్టంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. కెప్టెన్ ఆర్.ఎం.థామస్ సంధాయక్ నౌకకు కమాండింగ్ అధికారిగా వ్యవహరించనున్నారు.ప్రపంచ వాణిజ్యం గురించి చెప్పాలంటే.. హిందూ మహాసముద్రం ఎప్పటికీ ప్రధాన కేంద్రంగా, హాట్‌స్పాట్‌గా పరిగణిస్తారని పేర్కొన్నారు. హిందూ మహాసముద్రంలో గల్ఫ్ ఆఫ్ ఏడెన్, గల్ఫ్ ఆఫ్ గినియా మొదలైన చౌక్ పాయింట్లు ఉన్నాయి. వీటి ద్వారా పెద్ద మొత్తంలో అంతర్జాతీయ వ్యాపార లావాదేవిలు జరుగుతున్నాయి. అదే సమయంలో అక్కడ ప్రమాదాలు, బెదిరింపులు, దోపిడీలు జరిగే అవకాశం ఉందని.. కానీ వాటిని తిప్పికొట్టే సామర్థ్యం భారత నేవీకి ఉందన్నారు. భారత నావికాదళం ఇటీవల ఎన్నో రెస్క్యూ ఆపరేషన్‌లను విజయవంతంగా నిర్వహించిందన్నారు. సముద్ర దొంగల్ని, స్మగ్లింగ్‌కు పాల్పడే చర్యలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమని మరోసారి హెచ్చరించారు. ఈ విషయంపై భారత నేవీ ప్రతిజ్ఞ చేస్తోందన్నారు. ఇటీవల 80 మంది మత్స్యకారులను రక్షించామని ఐఎన్‌ఎస్ సంధాయక్ ను ప్రారంభించిన సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ గుర్తుచేశారు. వైజాగ్ నేవల్ డాక్‌యార్డులో జరిగిన కార్యక్రమంలో రాజ్‌నాథ్‌తో పాటు భారత నేవీ అధిపతి అడ్మిరల్ ఆర్.హరికుమార్, తూర్పు నౌకాదళ ప్రధాన అధికారి వైస్ అడ్మిరల్ రాజేశ్ పెందార్క, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ల్గ÷డ్రోగ్రాఫిక్ సర్వే జరిపేందుకు 'ఐఎన్‌ఎస్ సంధాయక్'ను రూపొందించారు. కేంద్ర రక్షణ మంత్రిత్వశాఖ ఆదేశాలు ఇవ్వడంతో కోల్‌కతాలోని గా÷-డ్గ÷న్‌రీచ్ షిప్ బిల్డింగ్ ఇంజినీర్స్ సంస్థ తాజాగా జాతికి అంకితం చేసిన ఐఎన్‌ఎస్ సంధాయక్ ను నిర్మించింది. 2019లో ఐఎన్‌ఎస్ సంధాయక్ నిర్మాణం పనులు చేపట్టగా.. 2021 డిసెంబరు 5న జలప్రవేశం చేయించారు. క్రమంగా పూర్తి స్థాయిలో నిర్మాణం పనులు కొనసాగించి తక్కువ సమయానికే ప్రాజెక్టు కంప్లీట్ చేసింది బీఆర్‌ఎస్‌ఈ. ఐఎన్‌ఎస్ సంధాయక్ 3,800 టన్నుల సామర్థ్యం కలిగి ఉంది. దీని పొడవు 110 మీటర్ల పొడు కాగా.. దీనిపై హెలిపాడ్, సర్వే టెక్నికల్ ఈక్విప్‌మెంట్స్, రెండు డీజిల్ యంత్రాలు అమర్చారు.


# కరీంనగర్ లోనే కేసీఆర్ మకాం

మొదటిపేజీ తరువాయి...

ఈ నేపథ్యంలో కేసీఆర్ లోక్‌సభ ఎన్నికల్లో పార్టీని కరీంనగర్ నుంచే నడిపించాలని చూస్తున్నారు.ప్రస్తుతం కరీంనగర్‌తోపాటు ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో బీజేపీ బలంగా ఉంది. కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్, నిజామాబాద్ ఎంపీగా అర్వింద్, ఆదిలాబాద్ ఎంపీగా సోయం బాపూరావు ఉన్నారు. ఈ ముగ్గురూ వచ్చే ఎన్నికల్లో పోటీ చేయడం ఖాయమంటున్నారు. మరోవైపు ఈ మూడు పార్లమెంట్ నియోజకవర్గాల్లో బీఆర్‌ఎస్ బలహీనంగా ఉంది. ఈ నేపథ్యంలో ఈ మూడు స్థానాల్లో బీఆర్‌ఎస్‌ను బలోపేతం చేయడంతోపాటు బీజేపీని ఓడించాలని కేసీఆర్ భావిస్తున్నారు. అందుకోసమే తన మకాం కరీంనగర్‌కే మార్చాలనుకుంటున్నారు. తద్వారా ఉత్తర తెలంగాణలో బలపడుతున్న బీజేపీని దెబ్బతీయాలని చూస్తున్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో నిజాబాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఆరు నియోజవర్గాల్లో బీజేపీ గెలిచింది. దీంతో కేసీఆర్ బీజేపీనే టార్గెట్‌గా పెట్టుకున్నట్లు తెలుస్తోంది.కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత తన ఫాంహౌస్‌లో కాలుజారి పడ్డారు. తుంటి ఎముక విరగడంతో సర్జరీ కూడా అయింది. ప్రస్తుతం ఆయన కోలుకుని చేతికర్ర సహాయంతో నడుస్తున్నారు. ఫిబ్రవరి 1న ఎమ్మెల్యేగా అసెంబ్లీలో ప్రమాణం చేశారు. ఈ నేపథ్యంలో త్వరలోనే కేసీఆర్ కరీంనగర్‌కు వస్తారని తెలుస్తోంది. ఈమేరకు ఉత్తర తెలంగాణ భవన్‌లో మార్పులు చేస్తున్నారు. తీగలగుట్టపల్లిలోని భవనంలో కేసీఆర్ ఉండేందుకు అనుగుణంగా మార్పులు చేశారు. తుంటి ఎముక ఆపరేషన్ నేపథ్యంలో భవనంలో లిఫ్ట్ కూడా ఏర్పాటు చేశారు. మంచి రోజులు చూసుకుని కేసీఆర్ తన మకాం కరీంనగర్‌కు మారుస్తారని తెలుస్తోంది.

# నిస్వార్థంగా పనిచేయడం.. అంకితభావం

## ఇవే నన్ను భారతరత్నకు చేరువ చేశాయి
## పురస్కార ప్రకటనపై అద్వానీ మనోగతం



న్యూఢిల్లీ : 'భారతరత్న' పురస్కారం వరించడంపై మాజీ ఉప ప్రధాని, రాజనీతిజ్ఞుడు, బీజేపీ కురువృద్ధుడు లాల్ కృష్ణ అద్వానీ తొలిసారి స్పందించారు. అత్యంత వినమ్రత ,కృతజ్ఞతతో ప్రదానం చేసిన 'భారతరత్న'ని తాను గర్వంగా అంగీకరిస్తున్నానని అద్వానీ అన్నారు. ఇది ఒక వ్యక్తిగా తనకు దక్కిన గౌరవం మాత్రమే కాదని, జీవితాంతం శక్తి మేరకు సేవ చేయడానికి తాను అవలంబించిన ఆదర్శాలు, సూత్రాలకు కూడా దక్కిన గౌరవంగా భావిస్తున్నానని వ్యాఖ్యానించారు. ' నేను 14 సంవత్సరాల వయస్సు లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌లో వాలంటీర్‌గా చేరిన నాటి నుంచి జీవితంలో నాకు అప్పగించిన ప్రతి పనినీ నాకు ఇష్టమైన దేశం కోసం అంకితభావంతో, నిస్వార్థంగా సేవ చేశాను. 'ఇదం న మమ్' (ఈ జీవితం నాది కాదు. నా జీవితం నా దేశం కోసం) నా జీవితాన్ని ప్రేరేపించింది'.'భారత రత్న దక్కిన సందర్భంగా నేను సన్నిహితంగా పనిచేసిన ఇద్దరు వ్యక్తులు- పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ, అటల్ బిహారీ వాజ్‌పేయిలను కృతజ్ఞతతో స్మరించుకుంటున్నాను. ప్రజాజీవితంలో, నా ప్రయాణంలో కలిసి పనిచేసిన లక్షలాది మంది నా పార్టీ కార్యకర్తలు, స్వయంసేవకులు, ఇతరులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. నా కుటుంబ సభ్యులందరికీ, ముఖ్యంగా నా ప్రియమైన భార్య కమలకు ధన్యవాదాలు. వీరంతా జీవితంలో నాకు అండదండగా నిలిచారు. రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. నాకు ఈ పురస్కారాన్ని అందించినందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు. మన దేశం గొప్పతనం కీర్తి శిఖరాగ్రానికి పురోగమిస్తోంది' అంటూ ఎల్‌కే అద్వానీ ప్రకటన విడుదల చేశారు.

# కాంగ్రెస్ రాగానే కరెంట్ పోతోంది



మొదటిపేజీ తరువాయి...

పదేళ్లలో కరెంట్ పోలేదని.. కానీ ఇప్పుడు కాంగ్రెస్ రాగానే కరెంట్ పోతుందన్నారు. శనివారం కూకట్‌పల్లిలో నిర్వహించిన బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. డిసెంబర్9న రైతులను లోన్లు తెచ్చుకోవాలని అన్నారని.. ఇప్పటి దాకా రుణమాఫీ చేయలేదని అన్నారు. డిసెంబర్ 9, జనవరి 9 పోయింది ఫిబ్రవరి 9 వచ్చింది ఇంకా రుణమాఫీ కాలేదంటూ ఎద్దేవా చేశారు. 500 రూపాయల బోనస్ రైతులకు ఇస్తామన్నారు ఇవ్వలేదన్నారు. 70 ఏళ్ల వ్యక్తి కేసీఆర్‌ను నోటికొచ్చినట్లు రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారన్నారు. సీఎం స్థాయి మరిచి కేసీఆర్‌ను తిడుతున్నారని మండిపడ్డారు. మార్చి 17 తర్వాత రేవంత్ రెడ్డికి గట్టి సమాధానం ఇస్తామన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని అంటున్నారన్నారు. పదేళు మోడీ తమకు సహకరించకపోయినా తాము ఇచ్చిన హామీలు నెరవేర్చామని అన్నారు. 29 వేల లీటర్ల వరకు మంచినీటిని ఉచితంగా ఇచ్చిన ఘనత కేసీఆర్‌దని చెప్పుకొచ్చారు. ఇప్పుడు మంచి నీటికి చార్జీలు వసూలు చేస్తున్నారన్నారు. 'మన కోసం తెగించి కొట్లాడే ఎంపీలు ఉండాలని... డూ డూ బసవన్నలు కాదన్నారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్‌లో అన్ని నియోజక వర్గాలను గెలుచుకున్నామన్నారు. ప్రజల తీర్పే శిరోధార్యమన్నారు. ఇప్పుడు ప్రజలు బాధపడుతున్నారని తెలిపారు. రైతులు రైతుబంధు కోసం ఫోన్‌ల వైపు చూస్తున్నారన్నారు. ఫ్రీ బస్‌తో మహిళలు కొట్లాడుకుంటున్నారని.. పథకం మంచిదే.. కానీ బస్‌లను పెంచాలని సూచించారు. ఆటో కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల తరుపున పోరాడడానికి బీఆర్‌ఎస్ ఎప్పుడూ ముందుంటుందని భరోసా ఇచ్చారు. ప్రజా పాలనలో అప్లై చేసుకున్న వారికి లబ్ధిచేకూరే వరకు పోరాడుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. కూకట్ పల్లి స్థానంలో గెలిచి బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ సాధించిందన్నారు. చీకటి ఉంటేనే వెలుతురు తెలుస్తుందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలన చూస్తే కాంగ్రెస్ పార్టీ పాలన అర్థం అవుతుందన్నారు. చిన్న పిల్లలు కూడా కాంగ్రెస్ పార్టీ హామీలను గుర్తు చేయాల్సిన బాధ్యత తమ పార్టీపై ఉందన్నారు. హైదరాబాదీ ఓటర్లు తెలివిగా అభివృద్ధికి ఓటేశారని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ, బీఆర్‌ఎస్ పార్టీ మధ్య తేడా కేవలం 1.8 శాతమేనని గుర్తు చేశారు హైదరాబాద్ నగరంలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు కూడా ఇవ్వలేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీకి 39 స్థానాలు వచ్చాయన్నారు. ప్రజలు మనకు ప్రతిపక్ష హోదా ఇచ్చారని, ఆ బాధ్యత నెరవేర్చాల్సిన బాధ్యత తమ పార్టీపై ఉందన్నారు. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ మీద సీఎం రేవంత్ రెడ్డి నోరు పారేసుకుంటున్నాడని కేటీఆర్ ఆక్షేపించారు. తమకు నోరు ఉందని, వంద రోజుల వరకూ తామూ ఓపిక పడతామన్నారు. ఇప్పుడు హైదరాబాద్ గల్లీల్లోకి వాటర్ ట్యాంకర్లు వస్తున్నాయన్నారు.

# తెలంగాణ రాకుంటే రేవంత్ ఎక్కడ?

మొదటిపేజీ తరువాయి...

కాంగ్రెస్, బీజేపీ మిలాఖత్ అయ్యాయని చెప్పారు. అదానీతో కాంగ్రెస్ పార్టీ ఒప్పందాలు చేసుకున్నదని ఆరోపించారు. దాసోజ్ శ్రవణ్, సత్యనారాయణలను ఎమ్మెల్సీలుగా తమ ప్రభుత్వం నామినేట్ చేస్తే గవర్నర్ తిరస్కరించారని హరీశ్ రావు ఆక్షేపించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదించగానే ఆమోదించారు. ఎవరు ఎవరు కుమ్మక్కయ్యారని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతలు బండి సంజయ్, ఈటల రాజేందర్ లను బీఆర్‌ఎస్ పార్టీ ఓడించిందని గుర్తు చేశారు. సీనియర్ సిటిజన్లకు ప్రకటించిన పెన్షన్ రూ.4000 కాదు కదా.. ఇప్పటి వరకూ ఇచ్చిన రూ.2000 పెన్షన్ కూడా ఇవ్వలేదని హరీశ్ రావు గుర్తు చేశారు. రోజూ కరంట్ ఆరుసార్లు పోతున్నదని ప్రజలు చెబుతున్నారని అన్నారు. ఆటో డ్రైవర్ల సమస్యలు అన్నీ ఇన్నీ కాదని, ఆరు లక్షల మంది ఆటో డ్రైవర్లను రోడ్ల మీదకు ఈడ్చారని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రుణ మాఫీ హామీ సంగతేమిటని హరీశ్ రావు ప్రశ్నించారు. తిట్ల పురాణం తప్ప మీరు చేసిందేమిటని నిలదీశారు. రైతులకు రుణ మాఫీ హామీ ఏమైందన్నారు. ఈ నెల నుంచే రూ.4000 పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రూ.7 లక్షల కోట్ల అప్పు ఉందని సీఎం రేవంత్ రెడ్డి పచ్చి అబద్దాలు చెబుతున్నారని హరీశ్ రావు ఆరోపించారు. ఆదిలాబాద్ జిల్లాకు వెళ్లి రేవంత్ రెడ్డి అబద్దాలు చెప్పారని అన్నారు. కానీ మన్యాన్ని విష జ్వరాల నుంచి కాపాడింది బీఆర్‌ఎస్ అని గుర్తు చేశారు. అంతకుముందు హరీష్ రావు భద్రాచల రామయ్యను దర్శించుకున్నారు.

# మోసపు హామీలతో రాష్ట్రం లూటీ

## సిఎం జగన్‌పై కన్నా ఘాటు విమర్శలు

అమరావతి యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03: బ్రిటీష్ వారికంటే దారుణంగా సీఎం జగన్ రెడ్డి తయారయ్యారని మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ విమర్శలు గుప్పించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. వ్యాపారం పేరుతో భారత్‌కు వచ్చి, సొంత సైన్యం ఏర్పాటు చేసుకొని బ్రిటీష్ వారు మొత్తం దేశాన్ని ఆక్రమించి ఇక్కడి సంపద కొల్లగొట్టారన్నారు. అదే విధంగా జగన్ రెడ్డి జైలు నుంచి బయటకు వచ్చాక ఎలాగైనా రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని గత ఎన్నికల్లో నోటికొచ్చిన అబద్దాలన్నీ చెప్పారన్నారు. మోసపు హామీలతో ఒక్క ఛాన్స్ అని ప్రజల్ని నమ్మించి, ముఖ్యమంత్రి అయ్యాక వారి తలల మీద కూర్చున్నారని మండి పడ్డారు. తన అధికారం, సంపదలో వాటా అడుగుతారని ఆఖరికి సొంత తల్లి, చెల్లిని కూడా తరిమేశారన్నారు. తండ్రి తర్వాత తండ్రి అయిన బాబాయ్‌ను చంపించడానికి కూడా వెనుకాడలేదన్నారు.

చరిత్రలో ఓ విప్లవాత్మకమైన నిర్ణయంగా చూడాలి. అంటే బడుద్దాయిలకు బుద్ధి చెప్పేలా..చెంప చెళ్లుమనిపించేలా చర్యలకు ఆదేశించారు. అలాగే మెగా డిఎస్సీ నిర్వహించి టీచర్ పోస్టుల భర్తీకి ఆదేశించారు. ఇదొక్కటి చాలు..ప్రభుత్వ చిత్తశుద్దికి.. ఇకపోతే ఈ చర్యతో గత ప్రభుత్వం ఎంతటి దారుణానికి ఒడిగట్టిందో కూడా తెలుసుకోవచ్చు. కార్పోరేట్ స్కూళ్లకు మేలు చేసేలా ప్రభుత్వ స్కూళ్లను మూసేసారు. డిఎస్సీ నిర్వహించకుండా నిరుద్యోగులు పొట్ట కొట్టారు. ఈ నిజాలు బయటకు వస్తుండడంతో కవిత, కెటిఆర్, హరీష్ రావు, కడియం శ్రీహరి, జగదీశ్ రెడ్డిలు మెల్లగా సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. స్కూళ్లను తెరిపించడంతో పాటు, టీచర్ల నియామకాల కోసం చర్యలు తీసుకోవడం పేదలకు ఎంతో లబ్దిచేకూర్చే నిర్ణయంగా చూడాలి. టీచర్ల బదిలీల విషయంలో కూడా గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతగా అక్రమాలకు పాల్పడింది తెలిసిందే. టీచర్లు రోడ్డెక్కినా పట్టించు కోకుండా దారుణంగా ఇబ్బందులకు గురిచేశారు. ఇకపోతే మెగా డీఎస్సీ ద్వారా రాష్ట్రంలోని ఉపాధ్యాయ ఖాళీల భర్తీ చేపట్టాలని ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించిన సంగతి తెలిసిందే. దీంతో వేలాదిమంది నిరుద్యోగులకు ఇది మేలుచేసే చర్య కానుంది. ఇందుకు ప్రభుత్వాన్ని అభినందించా ల్సిందే. ఈ మేరకు 'మెగా డీఎస్సీ' నిర్వహణపై విద్యాశాఖ అధికారులు కసరత్తు మొదలు పెట్టారు. ఈ సారి డీఎస్సీ నిర్వహణ సజావుగా జరిగేలా న్యాయపరమైన సలహాలు తీసుకొని ముందుకు సాగాలని అధికారులు భావిస్తున్నారు. ఫిబ్రవరి లేదా మార్చిలో లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వీలుంది. అ లోగా డీఎస్సీ నిర్వహించాలంటే అన్ని రకాలుగా సన్నద్ధం కావాలని... ఎలాంటి అటంకాలు లేకుండా న్యాయపరమైన సలహాలు తీసుకోవాలని భావిస్తున్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన డీఎస్సీ నోటిఫికేషన్‌ను కొనసాగించి... పోస్టులు, గడువు పెంచి కొనసాగించే అవకాశాన్నీ అధికారులు పరిశీలిస్తు న్నారు. గత ప్రభుత్వం మొత్తం 5,089 పోస్టుల భర్తీకి డీఎస్సీ నిర్వహణకు నోటిఫికేషన్ జారీచేయగా.. ఇందులో స్కూల్ అసిస్టెంట్ 1,739, భాషా పండిట్లు 611, వ్యాయామ ఉపాధ్యా యులు 164, సెకండరీ గ్రేడ్ టీచర్ 2,575 పోస్టులను ఖాళీలుగా చూపారు. గతేడాది అగస్టు వరకు అ పోస్టులు లెక్కతేలాయి. టెట్ ఉత్తీర్ణులైన వారికే పదోన్నతులు కల్పించా లనే నిబంధన దృష్ట్యా ఇప్పటికే ఉపాధ్యాయులకు పదోన్నతుల పక్రియ నిలిచిపోయింది. ప్రస్తుతం సర్వీసు లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నిర్వహించి పదోన్నతులు ఇవ్వడం ద్వారా మరో 9 వేల వరకు ఖాళీలు తేలే వీలుంది. వీటన్నిటినీ డీఎస్సీలో చేర్చాలని అధికారులు తెలిపారు. వచ్చే మార్చి నుంచి ఉపాధ్యాయుల పదవీ విరమణలో ఖాళీ అయ్యే పోస్టులనూ కలపాల్సి ఉంటుంది. ఈ లెక్కన 19 వేల నుంచి 20 వేల వరకు ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ జారీచేయాల్సి ఉంటుందని అధికారులు లెక్కలు వేస్తున్నారు. డీఎస్సీ నిర్వహణకు అవసర మైన కసరత్తు వారం నుంచి 15 రోజుల్లో పూర్తిచేసి సీఎంకు నివేదించాలని విద్యాశాఖ సన్నాహాలు చేస్తోంది. నివేదిక అందిన తర్వాత మరోసారి ముఖ్యమంత్రితో సమావేశమయ్యాక డీఎస్సీ నిర్వహణ తేదీలపై స్పష్టత వచ్చే వీలుంది. ముందుగా ఉపాధ్యాయ పదోన్నతుల కోసం టెట్‌ని విధిగా నిర్వహించాల్సి ఉంటుంది. టెట్ నిర్వహణలో జాప్యం ఉంటే పదోన్నతుల ద్వారా ఏర్పడే ఖాళీలను ముందే గుర్తించి, వాటినీ కలిపి డీఎస్సీ నిర్వహించే అవకాశాన్ని అధికారులు పరిశీలిస్తున్నారు. వచ్చే ఏడాది జూన్ లో కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే నాటికి ఉపాధ్యాయ ఖాళీల భర్తీ పూర్తయితే విద్యార్థులకు ప్రయోజనం కలిగే అవకాశం ఉంటుంది. ఉపాధ్యాయ పదోన్నతులు పూర్తయితే మరో 8,500 వరకు ఖాళీలు ఏర్పడతాయని విద్యాశాఖ అంచనా వేస్తోంది. అయితే కోర్టు కేసులతో అగిపోయిన ఉపాధ్యాయ పదోన్నతు లకు, డీఎస్సీకి ముడిపెడితే నియామకాలు మరింత ఆలస్యంకావచ్చు. దీనిపై అధికారులు నిర్ణయం తీసుకో వాల్సి ఉంది. గత సెప్టెంబరులో ఇచ్చిన డీఎస్సీ నోటిఫికేషన్‌కు 1.72 లక్షల మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. ఈసారి వారి సంఖ్య మరింత పెరిగే వీలుంది. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 9,370 ఉపాధ్యాయ ఖాళీలను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేయాల్సి ఉందని గత జులైలో మంత్రివర్గ ఉపసం ఘానికి విద్యాశాఖ ఆయా గణాంకాలు సమర్పించింది. అందుకు భిన్నంగా 5,089 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ విడుదలైంది. దీంతో 4,281 పోస్టులకు కోత పడినట్లయింది. మంజూరైన ఉపాధ్యాయ పోస్టులు 1,22,386 కాగా.. ప్రస్తుతం 1,03,343 మంది పనిచేస్తున్నారు. అంటే 19,043 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిల్లో స్కూల్ అసిస్టెంట్‌లో 70 శాతం, హెడ్‌మాస్టర్ పోస్టులను పదోన్నతుల ద్వారానే భర్తీ చేయాల్సి ఉంటుంది. గత నోటిఫికేషన్ సమయంలోనే పదోన్నతుల ద్వారా 1947 గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, 2162 ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మరో 5,870 స్కూల్ అసిస్టెంట్ ఖాళీలు కలిపి మొత్తం 9,979 భర్తీ చేస్తామని సర్కారు స్పష్టంచేసింది. నోటిఫికేషన్ పోస్టులతో వీటిని కలిపినా మొత్తం 15,068 అవుతాయి. అంటే 3,975 ఖాళీలకు గండిపడింది. విద్యాశాఖ ప్రతిపాదించిన 9,370తోపాటు గత అక్టోబరులో స్కూల్ అసిస్టెంట్లకు హెచ్‌ఎంలుగా పదోన్నతులు ఇవ్వడం వల్ల మరో 450 ఖాళీలు అదనంగా వస్తాయని విద్యాశాఖ అంచనా వేసింది. ఈ లెక్కన 9,820 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ాష్ట్రంలో 5,089 పోస్టులతో విడుదలైన గత డీఎస్సీ నోటిఫికేషన్‌కు మొత్తం 1.77 లక్షల వరకు దరఖాస్తులు వచ్చాయి. ఎన్నికల కోడ్ కారణంగా నియామక పరీక్షలు ఆగిపోయాయి. అయితే పాత నోటిఫికేషన్ రద్దు చేయకుండా.. పోస్టులను పెంచి, అనుబంధ నోటిఫికేషన్ జారీ చేయాలని అధికారులు ఆలోచిస్తున్నారు. ఇదే క్రమంలో కెజి టూ పిజి వరకు ఉచిత నిర్బంధ విద్యావిధానం అమల్లోకి తీసుకుని రవాలి. కార్పోరేట్ స్కూళ్ల ఫీజలు దోపిడీకి కళ్లె వేయాలి. అప్పుడే విద్యారంగంలో గణనీయమైన మార్పులను చూడగలుగుతాం.

ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో పాటు రెండేళ్లపాటు గౌరవ వేతనం ఇచ్చేలా అప్రెంటిస్ విధానానికి అమోదం తెలిపింది. కేబినెట్ భేటీ డీఎస్సీతో పాటు మరిన్ని కీలకమైన నిర్ణయాలు తీసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఐబీ సిలబస్ అమలుకు కేబినెట్ అమోదం తెలిపింది. విశ్వవిద్యాలయాల్లో నాన్ టీచింగ్ స్టాఫ్ పదవీ విరమణ వయస్సును 62 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. అటవీ శాఖలో 689 పోస్టులు భర్తీకి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.న్యాయవాదుల సంక్షేమ చట్ట సవరణకు ఏపీ కేబినెట్ అమోదం తెలిపింది. ఏపీ ఇన్‌స్టిట్యూట్ అఫ లెజిస్లేచర్ స్టడీస్ అండ్ ట్రైనింగ్ సంస్థ ఏర్పాటుకు అమోదం తెలిపింది. అసైన్డ్ భూముల మార్పిడి నిషేధ చట్ట సవరణ బిల్లుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డిస్కంలకు రూ.1500 కోట్ల రుణం తీసుకునేందుకు బ్యాంకు హామీకి ఇవ్వాలని నిర్ణయించింది. డిజిటల్ ఇన్‌ఫ్రా కంపెనీని రద్దుకు అంగీకరించింది. సీఎం జగన్ కుటుంబ సభ్యుల భద్రతకు స్పెషల్ సెక్యూరిటీ కింద 25 మంది హెడ్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి కేబినెట్ అమోదం తెలిపింది. పాఠశాల విద్యాశాఖలో పలు ఖాళీలను పదోన్నతి, బదిలీల ద్వారా భర్తీ చేయాలని నిర్ణయించింది.కేబినెట్ నిర్ణయాలను మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ మీడియాకు వివరించారు. వచ్చే నెల 16వ తేదీ నుంచి రెండు వారాల పాటు వైఎస్ఆర్ చేయూత పథకం నాలుగో విడత నిధులు విడుదల చేస్తామన్నారు. వచ్చే వారంలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామన్నారు. ఈ నోటిఫికేషన్ లో 6,100 పోస్టులు భర్తీ చేస్తామన్నారు.

## రూఫ్‌టాప్ సోలార్ ఇన్‌స్టలేషన్‌పై సబ్సిడీ పెంపు

### కేంద్ర పునరుత్పాదక శాఖ మంత్రి ఆర్కె సింగ్ వెల్లడె

న్యూఢిల్లీ, : దేశ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ప్రధాన మంత్రి సూర్యోదయ్ యోజన పథకం కింద రూఫ్‌టాప్ సోలార్ ఇన్‌స్టాలేషన్‌కు ఇస్తున్న సబ్సిడీని భారీగా పెంచేందుకు సిద్ధమైనట్లు ప్రకటించింది. ఇప్పుడు 40 శాతం సబ్సిడీ ఇస్తుండగా.. దానిని 60 శాతం పెంచేందుకు సిద్ధమైనట్లు కేంద్ర పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ఆర్కే సింగ్ ప్రకటించారు. దేశంలో విద్యుత్ వినియోగం నానాటికి పెరిగిపోతుంది. దీంతో.. పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా పునరుత్పత్తి ఇంధనాన్ని వినియోగించుకునేలా.. సౌర వ్యవస్థ ద్వారా విద్యుత్ పొందేందుకు వీలుగా సోలార్ సిస్టమ్‌ను అందిస్తోంది కేంద్ర ప్రభుత్వం. అయితే, సోలార్ సిస్టమ్ ఏర్పాటు చేసుకోవాలంటే.. భారీగా ఖర్చు చేయాల్సి ఉంటుంది. సామాన్య ప్రజలు అంత మొత్తం వెచ్చించలేని స్థితి ఉంటుంది. అందుకే.. ప్రజలకు రుణ భారం లేకుండా భారీగా సబ్సిడీ ఇస్తూ సోలార్ సిస్టమ్‌ను అందజేసేందుకు ప్రధాన మంత్రి సూర్యోదయ్ యోజన పథకాన్ని తీసుకువచ్చింది. ఈ పథకం కింద.. సోలార్ సిస్టమ్ ఇన్‌స్టాల్ చేసుకునే వారికి 40 శాతం సబ్సిడీ అందించేది కేంద్ర ప్రభుత్వం. ప్రస్తుతం ఇస్తున్న 40 శాతం సబ్సిడీని 60 శాతానికి పెంచే యోచనలో ఉన్నట్లు కేంద్ర మంత్రి ఆర్కే సింగ్ ప్రకటించారు. 300 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ వినియోగం ఉన్న వినియోగదారులు సోలార్ సిస్టమ్ కోసం దరఖాస్తు చేసుకుంటే.. కేంద్రం 60 శాతం సబ్సిడీతో సోలార్ సిస్టమ్‌ను అందిస్తుంది. మిగిలిన 40 శాతం రుణాన్ని లబ్దిదారులు చెల్లించాల్సి ఉంటుంది. కాగా, ఈ పథకం ప్రతి రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు(సీపీఎస్ఈ) ఏర్పాటు చేసిన స్పెషల్ పర్పస్ వెహికల్స్(ఎస్‌పీవీ) ద్వారా ఈ పథకం అమలు చేయడం జరుగుతుంది. ఇక రుణాలు చెల్లింపు కాల పరిమితి 10 సంవత్సరాల వరకు ఉంటుందని కేంద్ర మంత్రి తెలిపారు. అయితే, 40 శాతం డబ్బులు ఎప్పుడైతే చెల్లిస్తారో.. అప్పుడే రూఫ్‌టాప్ సోలార్ ఇన్‌ఫ్రాస్టక్చర్ ఇన్‌స్టాలేషన్ చేస్తారు. ఒకవేళ మీ అవసరానికి మించి విద్యుత్ ఉత్పత్తి అయినట్లయితే.. దానిని డిస్కమ్‌లకు విక్రయించవచ్చునని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. కాగా, కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో ఈ పథకానికి సంబంధించిన వివరాలను కూడా వెల్లడించింది. ఈ పథకం ద్వారా 10 మిలియన్ల మంది లబ్దిదారులు రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్ ఇన్‌స్టాలేషన్‌ల ద్వారా 300 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను పొందేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. దీనిద్వారా సంవత్సరానికి రూ. 15,000 నుంచి 1,80,000 వరకు ఆదా అవుతుందని చెప్పారు. ఇక కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి టీవీ సోమనాథన్ మాట్లాడుతూ.. రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్ కోసం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రూ. 10 వేల కోట్లను కేటాయించడం జరిగిందన్నారు.

## పంజాబ్ గవర్నర్ అనూహ్య నిర్ణయం గవర్నర్ పదవికి రాజీనామా సమర్పణ

న్యూఢిల్లీ, : పంజాబ్ గవర్నర్, ఛండీగఢ్ అడ్మినిస్ట్రేటర్ బన్వరిలాల్ పురోహిత్ ఆకస్మికంగా రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలు, కొన్ని ఇతర కమిట్‌మెంట్ల రీత్యా పంజాబ్ గవర్నర్ పదవికి, ఛండీగఢ్ అడ్మినిస్ట్రేటర్ పదవికి రాజీనామా చేస్తున్నానని, తన రాజీనామాను అంగీకరించాలని ఆయన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాసిన లేఖలో పేర్కొన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను ఆయన శుక్రవారంనాడు కలుసుకున్నారు. చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో బీజేపీ ఇటీవల అనూహ్య విజయం సాధించింది. తక్కిన మూడు పదవులను కూడా నిలుపుకొంది. దీంతో కాంగ్రెస్-ఆప్ కూటమికి ఎదురుదెబ్బ తగిలింది. ప్రిసైడింగ్ అధికారి బ్యాలెట్ పేపర్ల ట్యాంపరింగ్‌కు పాల్పడ్డారంటూ ఇరు పార్టీలు ఆరోపించాయి. ఈ క్రమంలో బన్వరిలాల్ పురోహిత్ రాజీనామా చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

మిగిలింది. విధిలేక తెచ్చిన పంటను వెనక్కి తీసుకెళ్లడమో? లేదా వచ్చినకాడికి అమ్మకమో చేయాల్సిన పరిస్థితి అన్నదాతలదీ. మార్కెట్ యార్డుల్లో ఎక్కడ చూసిన ఏ రైతును కదిలించిన కన్నీళ్ల గాథలే కనిపిస్తున్నాయి.బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ కు ఉమ్మడి పాలమూరు జిల్లాతో పాటు వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలోని రైతులు వేరుశనగ పంటన అమ్ముకునేందుకు తీసుకొచ్చారు. పంట దిగుబడులు భారీగా రావడంతో యార్డు అవరణ కిక్కిరిసిపోయింది. అయితే గడిచిన కొద్ది రోజులుగా వేరుశనగకు ధర ఆశించినంత లేకపోవడంతో రైతులు ఆందోళన

చెందున్నారు. దీంతో విక్రయాలు నెమ్మదించాయి. టెండర్లు పూర్తయిన తర్వాత ప్రకటించిన ధరలు రైతులను నివ్వెరపోయేలా చేస్తున్నాయి. క్వింటాకు గరిష్టంగా రూ.7,500, కనిష్ఠంగా 4,000 ధరలు రావడంతో రైతుల తీవ్ర నిరాశలో మునిగిపోతున్నారు. ప్రభుత్వ మద్ధతు ధర రూ.6,377 ఉండగా అంతకమించి ధరలు లభించాల్సి ఉందని చెబుతున్నారు. కొన్ని కుప్పలకు మాత్రమే ఎక్కువ ధరలు వేసి, మిగతా కుప్పలకు మద్ధతు ధర కంటే తక్కువగా ధరలు ఖరారు చేస్తున్నారని రైతులు వాపోతున్నారు

# రంగంలోకి సునీల్ కనుగోలు

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03: పార్లమెంటు ఎన్నికలపై టీ కాంగ్రెస్ వేగం పెంచింది. పార్లమెంటు నియోజవర్గాల వారిగా మంత్రులు రివ్యూలు చేస్తున్నారు. క్షేత్ర స్థాయి పరిస్థితులను బేరీజు వేస్తున్నారు. ఇక సునిల్ కనుగోలు టీం సైతం రంగంలోకి దిగింది. సీఎం, మంత్రులతో కనుగోలు బేటి అయ్యి పార్లమెంటు ఎన్నికలపై చర్చలు జరిపారు. అయితే గత అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన తర్వాత.. కాంగ్రెస్ ఎంపీ టికెట్లకు భారీ డిమాండ్ ఉంది. కాంగ్రెస్ టికెట్ల కోసం నేతలు పోటీలు పడుతున్నారు.నియోజవర్గాల వారీగా చూస్తే.. ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానమైన వరంగల్ టికెట్ రేసులో అద్దంకి దయాకర్, సిరిసిల్ల రాజయ్య, దొమ్మాట సాంబయ్యల పేర్లు వినిపిస్తున్నాయి. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అవకాశం చివరి నిమిషంలో చేజారిన అద్దంకి దయాకర్ వరంగల్ నుంచి దించాలని భావిస్తున్నారు. అదే సమయంలో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, సీనియర్ నేత దొమ్మాట సాంబయ్యలు టికెట్ కోనం ప్రయత్నిస్తున్నారు. ఎస్పీ గా పనిచేస్తున్న శోభన్ కుమార్ టికెట్ కోసం ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది.ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానమైన నాగర్ కర్నూల్ సీటును మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లు రవి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చారకొండ వెంకటేష్ పోటీ పడుతున్నారు. ఎస్టీ స్థానమైన ఆదిలాబాద్ నుంచి యువ నాయకులు నరేష్ జాదవ్, సేవాలాల్ రాథోడ్ పోటీ పడుతున్నారు. మరో ఎస్టీ స్థానమైన మహబూబాబాద్ టికెట్ ను కేంద్ర మాజీ మంత్రి బలరాం నాయక్, ఎస్టీ సెల్ చైర్మన్ బెల్లయ్య నాయక్ ఆశిస్తుండగా.. పోలీస్ ఆఫీసర్ కాశీరాం నాయక్ సైతం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ద్వారా ఎంపీ టికెట్ కోసం ట్రై చేస్తున్నారు. జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దన్వంతి నాయక్ పేరు సైతం బలంగా వినిపిస్తోంది.ఖమ్మం సీటును కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి, ప్రముఖ వ్యాపార వెత్త వీ. రాజేంద్ర ప్రసాద్, మంత్రి పొంగులేటి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీ వీహెచ్ ఆశిస్తున్నారు. అయితే ఇక్కడ నుంచి సోనియా గాంధీని పోటి చేయాలని టీపీసీసీ కోరుతుంది. ఇక హైదరాబాద్ ఎంపీ స్థానంలో ఫిరోజ్ ఖాన్, అజహరుద్దీన్ పేర్లు బలంగా వినిపస్తున్నాయి. అయితే ఎంఐఎంకి చెక్ పెట్టేందుకు పాత బస్తీలో పలుకుబడి ఉన్న ఎంబిటితో పొత్తు పెట్టుకుని టికెట్ కేటాయించే అవకాశాన్ని కాంగ్రెస్ పరిశీలస్తోంది.కరీంనగర్ టికెట్‌ను మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, బీసీ సామాజిక వర్గం నుంచి మాజీ ఎమ్మెల్సీ సంతోష్ కుమార్, మహిళా నేత నేరెళ్ల శారద ఆశిస్తున్నారు. ఎస్సీ సెగ్మెంట్ నుంచి ఎమ్మెల్యే గడ్డం వివేక్ కుమారుడు గడ్డం వంశీ, మాజీ ఎంపీ ఏ. చంద్రశేఖర్ పేర్లు వినిపిస్తున్నాయి. ఇక నిజామాబాద్ నుంచి ఆరెంజ్ ట్రావెల్స్ సునీల్ రెడ్డినిర్మాత దిల్ రాజ్ లు టికెట్ పోటీలో ఉన్నారు. కరీంనగర్ నుంచి సాధ్యం కాకపోతే..నిజామాబాద్ నుంచి బరిలో నిలవాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి యోచిస్తున్నారు. మెదక్ టికెట్ కోసం మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, మాజీ ఎంపీ విజయశాంతి ప్రయత్నిస్తున్నారు. జహీరాబాద్ టికెట్ మాజీ ఎంపీ సురేష్ షెట్కార్‌కు దాదాపు ఖరారు అయినట్లు తెలుస్తోంది. అయినప్పటికీ ఆ టికెట్ కోసం మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి సైతం ట్రై చేస్తున్నారు.మల్కాజిగిరి టికెట్ ను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు, మేడ్చల్ టికెట్ చేజారిన హరివర్ధన్ రెడ్డి ఆశిస్తున్నారు. సికింద్రాబాద్ నుంచి బరిలో నిలిచేందుకు చాలా మంది నేతలు పోటి పడుతున్నారు. సికింద్రాబాద్ డీసీసీ ప్రసిడెంట్ అనిల్ కుమార్ యాదవ్, వ్యాపరవేత్త వేణుగోపాల్ స్వామి, ఖైరతాబాద్ డీసీసీ ప్రసిడెంట్ రోహిన్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే కోదండ రెడ్డి ప్రయత్నిస్తున్నారు. చేవెళ్ల టికెట్ బీఆర్ఎస్ మాజీ మంత్రికి కేటాయించే అవకాశాలున్నట్లు ప్రచారం జరుగుతోంది. అది వర్క్ అవుట్ కాని పక్షంలో బడంగ్ పేట్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహా రెడ్డి ముందు వరుసలో నిలుస్తున్నారు.మహబూబ్ నగర్ నుంచి ఎంఎస్ఎన్ ఫార్మా అధినేత జీవన్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి, మాజీ మంత్రి చిన్నా రెడ్డి కుమారుడు ఆదిత్య రెడ్డి ఎవరి ప్రయత్నాల్లో వారున్నారు. నల్గొండ నుంచి మాజీ మంత్రి జానారెడ్డి కే టికెట్ ఖరారు అయినట్లు ప్రచారం జరుగుతోంది. చివరి నిమిషంలో మార్పులు జరిగితే సూర్యాపేట టికెట్ చేజారిన పటేల్ రమేష్ రెడ్డికి టికెట్ దక్కే అవకాశాలున్నాయి.ఇక భువనగిరి టికెట్ కోసం టీపీసీసీ వైస్ ప్రసిడెంట్ చామల కిరణ్ కుమార్ రెడ్డి గట్టిగా ప్రయత్నిస్తున్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులు టికెట్ కోసం ట్రై చేస్తున్నారు. వరంగల్ డీసీసీ మాజీ అధ్యక్షుడు జంగారెడ్డి, బీసీ కోటాలో ఉన్నాకైలాష్ నేతలు సైతం టికెట్ కోసం పట్టుబడుతున్నారు. ఇలా తెలంగాణలోని అన్ని పార్లమెంటు స్థానాల కోసం కాంగ్రెస్ లో టికెట్ల పోటీ తీవ్రంగా ఉంది. ఎవరి ప్రయత్నాల్లో వారుంటే.. సునీల్ కనుగోలు సర్వేల ఆదారంగానే టికెట్లు ఖరారు చేస్తమంటున్నారు హస్తం పెద్దలు.

# ప్రభుత్వ ఉద్యోగుల ప్రాణాలకు రక్షణ ఏదీ

మొదటిపేజీ తరువాయి...

ఈ సందర్భంగా శనివారం ఆయన అమరావతి లో మీడియాతో మాట్లాడుతూ ఇవన్నీ జగన్ సర్కారు చేసిన హత్యలేనని ఆరోపించారు. అధికారం కోసం సొంత బాబాయ్‌ని బలిచ్చిన జగన్ గ్యాంగ్ తమ దోపిడీకి సహకరించని ప్రభుత్వ ఉద్యోగుల అడ్డు తొలగించుకుంటున్నారని విమర్శించారు. వైసీపీ నేతల అవినీతికి ప్రభుత్వ ఉద్యోగులు ఎందుకు బలి కావాలని ప్రశ్నించారు. ఉద్యోగులారా ఆత్మహత్యలొద్దని.. ఆత్మస్థైర్యంతో ఉండాలని, నరహంతక వైసీపీ పాలనను అంతమొందిద్దాం రావాలంటూ లోకేష్ పిలుపిచ్చారు. జగన్ ఐదేళ్ల పాలనలో వందలాది మంది ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయారని, ఈ వారంలో ముగ్గురు బలయ్యారని నారా లోకేష్ ఆందోళన వ్యక్తం చేశారు. జగన్ ఫ్యాక్షన్ సైన్యాలను ఆత్మస్థైర్యంతో ఎదుర్కోవాలని, మీకు అండగా తెలుగుదేశం పార్టీ ఉంటుందని భరోసా ఇచ్చారు. విశాఖ జిల్లాలో వైసీపీ భూ అక్రమాలకు సహకరించలేదని వైసీపీ నేతలే తహసీల్దార్ సనపల రమణయ్యను అత్యంత దారుణంగా దాడి చేసి హత్య చేశారని.. జగన్ పాలనలో ప్రభుత్వ అధికారుల ప్రాణాలకు రక్షణలేదని తేలిపోయిందన్నారు. బాపట్ల జిల్లా చావలి గ్రామ ఆర్బీకేలో వ్యవసాయ సహాయకురాలిగా పనిచేస్తున్న బి.పూజిత ఆత్మహత్యకు కారణం.. వైసీపీ నేతలు ఎరువులు ఎత్తికెళ్లిపోవడమేనని, బంగారు భవిష్యత్తు ఉన్న ఒక యువతిని వైసీపీ నాయకులే బలిగొన్నారన్నారు. విజయనగరం జిల్లా, రాజాంలో పంచాయతీరాజ్ శాఖలో కాంట్రాక్ట్ బేసిక్‌పై పనిచేస్తున్న జేఈ వల్లూరు రామకృష్ణని మాయచేసి వైసీపీ నేతలు సిమెంటు ఎత్తుకెళ్లారన్నారు. ఉన్నతాధికారులు సిమెంటు లెక్కలు చెప్పమంటూ ఒత్తిళ్లు తెచ్చారు. అయితే దిక్కున్నచోట చెప్పుకోమని వైసీపీ నేతలు బెదిరించడంతో రామకృష్ణ పంచాయతీరాజ్ కార్యాలయంలోనే ఉరివేసుకుని తనువు చాలించారన్నారు. ఇది వైసీపీ నేతలు చేసిన హత్య కాదా అని లోకేష్ ప్రశ్నించారు. ఇదిలావుంటే సీఎం జగన్‌కు తన ఆర్థిక భద్రతపై ఉన్న శ్రద్ధ రాష్ట్రంలోని శాంతి భద్రతలపై లేకపోవటం సిగ్గుచేటని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు. విశాఖ జిల్లాలో తహసీల్దార్ రమణయ్య హత్య దుర్మార్గమని అన్నారు. మండల మేజిస్ట్రేట్‌ను ఇంటికి వెళ్లి హత్య చేశారంటే రాష్ట్రంలో ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఉత్తరాంధ్రలో గతంలో ఎన్నడూ ఇలాంటి సంస్కృతి లేదన్నారు. వైకాపా వచ్చాక రాష్ట్రమంతా రాజారెడ్డి రాజ్యాంగం, పులివెందుల పంచాగం అమలవుతోందని విమర్శించారు. జగన్ పాలనలో ప్రజల ఆస్తులకే కాదు ప్రాణాలకూ రక్షణ లేకుండా పోయిందని ధ్వజమెత్తారు. ఇంతటి నేరాలు జరుగుతుంటే రాష్ట్ర హోంమంత్రి, పోలీసులు ఏం చేస్తున్నారని నిలదీశారు. హోంమంత్రి ఎవరో వైకాపా ఎమ్మెల్యేల్లో సగం మందికి తెలియదన్నారు. తహసీల్దార్ రమణయ్య హత్యపై వెంటనే విచారణ చేపట్టి దోషుల్ని కఠినంగా శిక్షించాలని అచ్చెన్న డిమాండ్ చేశారు. రమణయ్య హత్యను ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ నేతలు బొప్పరాజు, చేబ్రోలు కృష్ణమూర్తి తీవ్రంగా ఖండించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. హత్యకు కారకులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అధిక భూ వివాదాలు ఉన్న మండలాల తహసీల్దార్లకు ప్రభుత్వం ప్రత్యేక రక్షణ కల్పించాల న్నారు. విధి నిర్వహణలో ప్రభుత్వ ఉద్యోగిపై దాడులకు సంబంధించి దోషులపై చర్యలు తీసుకోవడానికి కఠినమైన చట్టం తీసుకురావాల న్నారు. తహసీల్దార్ దారుణ హత్యకు నిరసనగా ఇవాళ 26 జిల్లాలో రెవెన్యూ ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.

## బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయంపై స్పందించరా: కెటిఆర్

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03: తెలంగాణకు కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపులు లేకపోవడంపై సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. 'బీజేపీని ప్రశ్నించడానికి ఎందుకు భయపడుతున్నారు.. తెలంగాణ ప్రాజెక్టులు అన్యాయంగా కేఆర్ఎంబీకి అప్పగింతపై ఎందుకు మౌనంగా ఉన్నారు... కేంద్రానికి తెలంగాణ రాష్ట్ర ప్రయోనాలు తాకట్టు పెడతారా..?' అని ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు.

జరుగుతున్నాయని.. త్వరలో ఇక్కడ కూడా అయోధ్య లాంటి నిర్మాణాన్ని చూస్తామని.. కాశీ విశ్వనాథుడి కోసం నంది ఆత్రుతగా ఎదురు చూస్తున్నదని హిందూ సంఘాలు అంటున్నాయి ఇప్పటికే అయోధ్య లో రామ మందిరం నిర్మాణమైంది. బాల రాముడు ప్రాణ ప్రతిష్ట చేసుకున్నాడు. ఇది మరవకముందే మరో వివాదాస్పద మసీదు జ్ఞానవాపి కేసు విషయంలో బుధవారం సంచలనం నమోదయింది. ఈ మసీదుకు సంబంధించి హిందూ సంఘాలు చెబుతున్నట్టే కోర్టు తీర్పు ఇవ్వడం సంచలనం కలిగిస్తోంది. ఇదివరకే ఏఎస్ఐ సర్వే నివేదికలో అశ్చర్యపోయే నిజాలు బయటికి వచ్చాయి. తాజాగా జ్ఞానవాపీ మసీదులో హిందువులు పూజలు చేసుకోవచ్చని బుధవారం వారణాసి కోర్టు తీర్పు ఇవ్వడంతో ఒక్కసారిగా సంచలనం నమోద యింది. అంతేకాదు ఆ మసీదులో పూజలకు వెంటనే ఏర్పాటు చేయాలని కోర్టు ఆదేశించడం విశేషం. ఇప్పటివరకు సీజ్ చేసిన పది సెల్లార్లలో హిందూ దేవతలకు సంబంధించిన ప్రతిమలకు పూజలు చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని పేర్కొంది.వారణాసి కోర్టు తీర్పు నేపథ్యంలో పూజలు ప్రారంభిస్తామని కాశి విశ్వనాథ్ ట్రస్ట్ ప్రకటించింది. కోర్టు తీర్పు నేపథ్యంలో హిందువుల తరపు న్యాయవాది విష్ణు శంకర్ జైన్ ఈ కేసు పై స్పందించారు. 'కేసులో కీలక మలుపు చోటు చేసుకుంది. వారణాసి కోర్టు అత్యంత చారిత్రాత్మ కమైన తీర్పు ఇచ్చింది.. ఇది హిందువులకు శుభదినం." అని పేర్కొన్నారు. ప్రభుత్వ సమ్మతి కోసం తాము ఆర్డర్ కాపీని జిల్లా మెజిస్ట్రేట్ కి పంపామని వివరించారు. కోర్టు తీర్పు నేపథ్యంలో పూజలు నిలిపివేతకు గురయ్యాయి. అప్పట్లో ఆందోళనలు చేసినప్పటికీ అప్పటి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. తాజాగా కోర్టు ఇచ్చిన తీర్పుతో తిరిగి పూజలు ప్రారంభం కానున్న నేపథ్యంలో హిందువుల్లో సంబరాలు మిన్నంటుతున్నాయి.ఇక వారణాసి కోర్టు తీర్పు నేపథ్యంలో.. దానిని హైకోర్టులో సవాల్ చేస్తామని జ్ఞానవాపి మసీద్ కమిటీ ప్రకటించింది. అంతేకాదు జిల్లా కోర్టు ఆదేశాలను అలహాబాద్ హైకోర్టులో సవాల్ చేస్తామని అంజుమన్ ఇంతే జామియా మసీద్ కమిటీ ప్రకటించింది. అదే దీనిని వ్యతిరేకిస్తూ హిందువుల తరఫున న్యాయవాది విష్ణు జైన్ అలహాబాద్ హైకోర్టు ముందు తమ వాదనలు వినిపించాలని కేవియట్ దాఖలు చేస్తారని తెలుస్తోంది. మరోవైపు జ్ఞాన వాపి మసీదు కేసులో తదుపరి విచార ణను వారణాసి కోర్టు ఫిబ్రవరి 6కు వాయిదా వేసింది. కాగా జ్ఞాన వాపి కేసు కు సంబంధించి వారణాసి కోర్టు ఇచ్చిన తీర్పును హిందూ సంఘాలు అయోధ్యతో పోల్చుతున్నాయి. అయోధ్య విషయంలో రామ మందిరం నిర్మాణానికి సంబంధించి అంతకుముందు కూడా కోర్టు ఇలాగే తీర్పు ఇచ్చిందని.. ఆ తర్వాత హిందూ సంఘాలు, హిందూ సంఘాల తరఫున న్యాయవాది వాస్తవాలను వివరించడంలో కోర్టును ఒప్పించగలిగారని.. దానివల్ల అయోధ్య వివాదానికి తెరపడిందని.. ప్రస్తుతం జ్ఞాన వాపి కేసు విషయంలోనూ అలాంటి పరిణామాలు జరుగుతున్నాయని.. త్వరలో ఇక్కడ కూడా అయోధ్య లాంటి నిర్మాణాన్ని చూస్తామని.. కాశీ విశ్వనాథుడి కోసం నంది ఆత్రుతగా ఎదురు చూస్తున్నదని హిందూ సంఘాలు అంటున్నాయి.

జెండా ఎగురవేసేందుకు అధిష్టానం ఫోకస్ పెట్టింది. గత పదే ళ్లుగా ఇక్కడ బీఆర్ఎస్ వరుసగా విజయాలు సాధిస్తూ బలోపేతం అయ్యింది. అంతేకాకుండా ఇక్కడి నుంచే కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆయన సొంత సెగ్మెంట్‌పైనే దెబ్బకొడితే.. రాష్ట్రవ్యాప్తంగా ప్రభావం ఉంటుందని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్‌లో ఉన్న విభేదాలను తమకు అనుకూలంగా మలచుకుంటున్నారు. ఇందులో భాగంగానే ఇటీవల పదహారు మంది కౌన్సిలర్లు క్యాంపుకి వెళ్ళారు. అయితే వారిని ఒప్పించి మళ్ళీ సిరిసిల్లకు తీసుకువచ్చారు కొంతమంది బీఆర్ఎస్ నేతలు. కానీ సిరిసిల్ల మున్సిపాలిటీలో అవిశ్వాసం భయం ఇంకా వీడలేదు. దీని వెనక కాంగ్రెస్ ఉన్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి జిల్లాకు చెందిన పొన్నం ప్రభాకర్‌కు ఈ సెగ్మెంట్ నేతలతో మంచి సంబంధాలు ఉ న్నాయి. ముందుగా సెకండ్ క్యాడర్ నేతలను కాంగ్రెస్ కండువా కప్పించే ప్రయత్నం చేస్తున్నారు. పొన్నం ప్రభాకర్ సమక్షంలో ముస్తాబాద్ జడ్పీటీసీతో పాటుగా పలువురు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. మిగతా మండలాలకు సంబం ధించిన నేతలతో కూడా పొన్నం సమావేశం నిర్వహిస్తున్నారు. కేటీఆర్‌ను టార్గెట్ చేస్తే బీఆర్ఎస్ పార్టీ బలహీనపడుతుందని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. ఇప్పటికే కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపైనా తీవ్రమైన విమర్శలు చేస్తున్నారు. ఎన్నికల హామీలను గాలికి వదిలేసి కాంగ్రెస్ రాజకీయాలు చేస్తోందని ఆరోపణలు చేస్తున్నారు. కేటీఆర్‌ను నైతికంగా దెబ్బ తీయాలంటే ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్లలోనే చేరికలను వేగవంతం చేయాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పార్టీను విస్తరించడంలో దృష్టి పెట్టారు. భూ కబ్జాదారులు, ప్రభుత్వ భూములను అక్రమించిన వారిపైనా వెంటనే చర్యలు తీసుకోవాలంటూ సంబంధిత అధికారులకు అదేశాలు జారీ చేశారు. గతంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన నేతలపైనా భూకబ్జా ఆరోపణలు వచ్చాయి. వీటిపైనా వెంటనే విచారణ చేపట్టాలని సమీక్ష సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అదే విధంగా కరీంనగర్‌లో భూఅక్రమణలకు పాల్పడిన కార్పొరేటర్‌లను అరెస్టు చేసిన విషయాన్ని ప్రస్తావించారు. మొత్తానికి ఈ నెల రోజులలో సిరిసిల్లలో రాజకీయ పరిణామాలు వేగంగా మారనున్నాయి. పోరా టం చేయడానికి సిద్ధంగా ఉండాలని.. ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు కల్పించినా.. ముందుకు సాగాలని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రజలు ఇప్పుడు స్వేచ్ఛగా ఉన్నారని, గతంలో మంత్రి సిరిసిల్లకు వస్తే చాలామందిని అరెస్టు చేసేవారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలు చూసి.. కొంతమంది బీఆర్ఎస్ నేతలు తమ పార్టీలోకి వస్తున్నారని చెబుతున్నారు.

# అభ్యర్థుల మార్పే మంత్రాగా జాబితా

## నెల్లూరులో మైనార్టీకి సీటు దక్కడంపై సంబ రాలు



నెల్లూరు యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03: వై నాట్ 175..ఈ టార్గెట్ పై గురి పెట్టిన వైసీపీ హైకమాండ్ మార్పే మంత్రంగా అభ్యర్థుల ఎంపికలో తన మార్క్ చాటుకుంటోంది. ఇప్పటికే ఐదు జాబితాలు విడుదల వైసీపీ .. తాజాగా ఆరో జాబితాను ప్రకటించింది. ఆరో జాబితాలో నాలుగు లోక్‌సభ.. 6 అసెంబ్లీ మొత్తంగా పది సెగ్మెంట్లకు కొత్త ఇంచార్జ్‌లను నియమించారు వైఎస్ జగన్.. సామాజిక నమీకరణాలు.. స్థానిక పరిస్థితులు.. ఇవే కొలమానంగా.. గెలుపే లక్ష్యంగా మార్పులు చేర్పులు చేశారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వైసీపీ అభ్యర్థుల ఎంపికలో మార్పులు చేర్పులు చేసినట్లు నేతలు పేర్కొంటున్నారు. అయితే, ఎంతో ఆసక్తికరంగా మారిన నెల్లూరు సిటీ అసెంబ్లీ స్థానానికి డిప్యూటీ మేయర్ ఎండీ ఖలీల్‌ను నియమించింది. నెల్లూరు సిటీ నుంచి మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ ను నరసరావుపేట ఎంపీ స్థానానికి బదిలీ చేసింది. ఖలీల్‌ను నెల్లూరు ఇన్‌ఛార్జ్‌గా నియమించడంతో కార్యకర్తలు సంబరాల్లో మునిగితేలుతున్నారు. వైసీపీ ప్రకటించిన ఆరో జాబితాలో స్థానం దక్కించుకున్న నేతలు సీఎం జగన్‌కు కృతజ్ఞతలు చెప్పారు. తిరుపతి జిల్లా జీడి నెల్లూరు అసెంబ్లీ సమన్వయకర్తగా తన పేరు ప్రకటించడంపై డిప్యూటీ సీఎం నారాయణస్వామి ధన్యవాదాలు చెప్పారు. తన ఊపిరి ఉన్నంతవరకు జగన్‌తోనే ఉంటానని మరోసారి తేల్చిచెప్పారు. అన్ని మండలాల నేతలను సమన్వయం చేసి భారీ మెజారిటీతో గెలుస్తానని ధీమా వ్యక్తంచేశారు. వైసీపీ ప్రకటించిన ఆరో జాబితాలో చోటు దక్కడంపై రాజమండ్రిలో సంబరాలు మిన్నంటాయి. ఎంపీ కార్యాలయంలో అభ్యర్థి గూడూరి శ్రీనివాస్, స్థానిక ఎంపీ భరత్ నేతలు, కార్యకర్తలతో కలిసి బాణాసంచా కాల్చారు. అనంతరం ఒకరికొకరు స్వీట్లు తినిపిం చుకున్నారు. తనపై సీఎం జగన్ పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయ కుండా భారీ మెజారిటీతో గెలిచి బహుమతిగా ఇస్తామని ప్రకటించారు.

# ఆ మూడు నియోజకవర్గాలపై గురి

విజయవాడ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03: 'వై నాట్ 175'.. వచ్చే ఎన్నికల కోసం సీఎం జగన్ టార్గెట్ ఇది. క్లీన్ స్వీప్ చేసి టీడీపీకి చెక్ పెడతామంటున్నారు. వీటిలో ఆ మూడు నియోజకవర్గాలను మరింత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు సీఎం జగన్. ఆయా నియోజకవర్గాల్లోని ప్రధాన నేతలను ఓడించడం కోసం ముఖ్య నేతలకు బాధ్యతలు అప్పగించారు. ఇంతకీ ఎవరా ముగ్గురు.?ఎక్కడా నియోజకవర్గాలు.?వచ్చే ఎన్నికల్లో మరోసారి అధికారంలోకి రావడమే ధ్యేయంగా పక్కా ప్రణాళికతో ముందుకెళు తున్నారు వైసీపీ అధినేత జగన్. 'వై నాట్ 175' అంటూ అన్ని సీట్లలో పాగా వేస్తామని చెబుతున్నారు. దీనికి తగ్గట్టుగానే అభ్యర్థుల ఎంపికను కూడా పకడ్బందీగా చేస్తున్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో భారీ మెజారిటీ కూడా సాధించాలనేది వైసీపీ లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్రంలో ఉన్న సీట్లన్నీ ఒక ఎత్తయితే.. ఆ మూడు నియోజకవర్గాలు మరింత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు సీఎం జగన్. ఆ స్థానాల్లో ప్రతిపక్ష అభ్యర్థులను ఓడించడమే కాదు.. భారీ మెజారిటీతో గెలిచేలా టార్గెట్ పెట్టుకున్నారు. ఆ మూడు స్థానాలు కుప్పం, మంగళగిరి, భీమవరం. ఎస్.! ఇక్కడ ప్రత్యర్థ పార్టీల అభ్యర్థుల ఓటమి కోసం ముఖ్య నేతలను సైతం రంగంలోకి దించారు.కుప్పం నియోజకవర్గంలో టీడీపీ అధినేత చంద్రబాబును భారీ మెజారిటీతో ఓడించాలని సీఎం ఆలోచన.. అందుకే కుప్పంపై సీఎం ప్రత్యేక దృష్టి పెట్టారు. చంద్రబాబుకు కుప్పంలో సొంత ఇల్లు కూడా లేదని పదేపదే ఎద్దేవా చేస్తూ వచ్చారు. కుప్పం అభివృద్ధికి చంద్రబాబు చేసిందేమీ లేదని చెప్పుకొచ్చారు. ఇప్పటికే కుప్పంలో వైసీపీ తరపున భరత్‌ను చంద్రబాబుపై పోటీకి సిద్ధం చేశారు. స్వయంగా సీఎం జగన్ ఫోకస్ పెట్టడంతో పాటు సీనియర్ మంత్రి పెద్దిరెడ్డికి ప్రత్యేక బాధ్యతలు అప్పగించారు. చిత్తూరు జిల్లా వైసీపీ రీజినల్ కోఆర్డినేటర్‌గా ఉన్న పెద్దిరెడ్డి కుప్పంలో గెలుపుపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. చంద్రబాబు హయాంలో కుప్పంకు కనీసం మంచినీరు కూడా ఇవ్వలేకపోయారని.. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కుప్పం అభివృద్ధి జరిగిందని విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తున్నారు.మరో నియోజకవర్గం మంగళగిరి.. చంద్రబాబు కుమారుడు లోకేష్ పోటీ చేస్తున్న మంగళగిరి స్థానంలో కూడా విజయం సాధించేలా వైసీపీ ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. గత ఎన్నికల్లో ఆళ్ల రామకృష్ణా రెడ్డిపై లోకేష్ ఓటమి పాలయ్యారు. ఈసారి ఆర్కే పార్టీ వీడటంతో గంజి చిరంజీవిని పోటీకి పెట్టారు సీఎం జగన్. బీసీ సామాజికవర్గానికి చెందిన చిరంజీవి.. గతంలో టీడీపీ తరపున పోటీ చేశారు. అయితే నారా లోకేష్‌కు అడ్డుకట్ట వేసి విజయం సాధించేలా చూడాల్సిన బాధ్యతను ఎంపీ విజయసా యిరెడ్డికి అప్పగించారు. ఇప్పటివరకూ గుంటూరు జిల్లా రీజినల్ కోఆర్డినేటర్‌లుగా ఉన్న ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, మర్రి రాజశేఖర్ స్థానంలో విజయసాయిరెడ్డికి బాధ్యతలు అప్పగించారు. ఇప్పటికే సాయిరెడ్డి మంగళగిరి పార్టీ నేతలతో పలుమార్లు సమావేశాలు నిర్వహించారు. ఇంతవరకూ మంగళగిరిలో ఒక్కసారి కూడా టీడీపీ గెలవలేదు. ఈసారి కూడా అవకాశం ఇవ్వొద్దని విజయసాయిరెడ్డి నేతలకు సూచిస్తున్నారు.మరో కీలక స్థానం భీమవరం.. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గత ఎన్నికల్లో భీమవరంతో పాటు గాజువాకలో కూడా పోటీ చేశారు. ఈసారి కూడా భీమవరం నుంచే బరిలో ఉంటారని సమాచారం. అందుకే కొన్నాళ్లుగా ఈ స్థానంపై వైసీపీ దృష్టి పెట్టింది. ఉమ్మడి గోదావరి జిల్లాల వైసీపీ రీజినల్ కోఆర్డినేటర్ మిథున్ రెడ్డి భీమవరం స్థానంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఇక్కడ వైసీపీ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న గ్రంధి శ్రీనివాస్‌కు మళ్లీ టిక్కెట్ ఇచ్చింది వైసీపీ. పవన్ కళ్యాణ్ సామాజికవర్గం ప్రభావం ఈ నియోజకవర్గంలో ఎక్కువగా ఉంటుంది. అందుకే ఏ మాత్రం తేడా రాకుండా గెలుపు కోసం లెక్కలు వేసుకుంటున్నారు వైసీపీ నేతలు. పవన్‌ను మరోసారి ఓడించడం ద్వారా తమ సత్తా చాటాలని అనుకుంటున్నారు. ఈ మూడు స్థానాల్లో వ్యూహాత్మకంగా ముందుకు వెళ్లడం ద్వారా రెండు పార్టీల అధ్యక్షులు, టీడీపీ ముఖ్యనేత లోకేష్‌ను ఓడించేలా వైసీపీ అధిష్టానం ముందుకెళ్తోంది.

# అభివృద్ధి అన్నది..ఓ అందమైన అబద్ధం !

గతంలో భారత్ వెలిగి పోతోతందంటూ బిజెపి నేతృత్వంలోని అటల్ ప్రధానిగా ఎన్‌డిఎ ప్రభుత్వం ఊదర గొట్టింది. ఆ తరవాత ఎన్నికల్లో బిజెపి ఓటమి పాలయ్యింది. తరవాత పదేళ్ల పాటు యూపిఎ పాలన అంతా కుంభకోణాలమయంగా మారింది. వారూ ఓటమి చెందారు. తరవాత 2014లో మరోమారు బిజెపి అధికారం లోకి వచ్చింది. ఇప్పుడు పదేళ్లుగా మోడీ నేతృత్వంలోని బిజెపి పాలన సాగుతోంది. గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావిగానే గుర్తించాలి. భారత్ వెలిగిపోలేదు..దేశం అభివృద్ధి లో ముందుకు సాగడం లేదు. సామాన్యులు బతకడమెలా అన్నది ఆలోచించడం లేదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగినప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో పేర్కొనడం చూస్తే..దేశం మరో ఐదేళ్లపాటు వేచి చూడాలన్నమాట. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడ మే లక్ష్యంగా పనిచేస్తున్నామన్న మాటలన్నీ డొల్లగా చూడాల్సిందే. అప్పటికి వందేళ్ల స్వాతంత్ర్య భారతం అవుతుంది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని నిర్మలా సీతారామన్ చెప్పారు. అలాగే 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నామని చెప్పారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజలను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కాల ఎండమావిగా మారింది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జిఎస్టీ అన్నది ప్రజల రక్తామాంసాలను పీల్చి పిప్పి చేస్తోంది. జిఎస్టీ వసూళ్లు నెలకు లక్షా 40 వేల కోట్ల వసూళ్లను చూసి అభివృద్ధి అనుకుంటున్నారు. కానీ అదంతా ప్రజలను జలగల్లా పీల్చి వసూలు చేస్తున్న డబ్బుగా చూడడం లేదు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు ఫలితాలిస్తాయని ఆశించారు. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు. పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నామంటేనే..ప్రజల కొనుగోలు శక్తి లేకుండా పోయిందని గుర్తించడం లేదు. దాదాపు 80 కోట్ల మంది దీని వల్ల లబ్ది పొందారని గర్వంగా చెప్పుకోవడం సిగ్గుచేటు.. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావడం లేదు. కానీ బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని వివరించడం అందంగా మోసగించడం తప్ప మరోటి కాదు. దేశంలో ఎన్నో సమస్యలు పరిష్కరించడం వేరు..కానీ పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండలేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. సామాన్యులు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేదు. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. హైదరాబాద్ లాంటి నగరంలో కోటిన్నర లేనిదే ఓ అపార్ట్‌మెంట్ రావడం లేదంటే ఇది అభివృద్ధి అవుతుందా.. లేక సామాన్యులకు ఇల్లు అందుబాటులో లేకపోవడమా అన్నది ఆలోచన చేయాలి. ఇందులో జిఎస్టీ పదినుంచి 12 లక్షలు, రిజస్ట్రేషన్‌కు ఓ పది లక్షలు కట్టాలంటే ఎంత భారం పడుతుందో ప్రభుత్వాలు ఆలోచించడం లేదు. బడ్జెట్ పద్దులు ప్రజలను ఆదుకునేలా ఉండాలి. అందమైన ఎసి గదుల్లో కూర్చుని ఆలోచిస్తే ఎన్నటికీ అంటే 2047 నాటికి కూడా ప్రజల బతుకులు బాగుపడవని గుర్తించాలి. సామాజిక న్యాయం కేవలం రాజకీయ నినాదంగా మాత్రమే ఉండేదని,కానీ, మేం దాన్ని అమలు చేసి చూపుతున్నాం. సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం అన్న పదాలు వినడానికి బాగానే ఉంటాయి. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయని చంకలు గుద్దుకోవడంతో సరిపుచ్చితే మార్పు రాదు. పీఎం ఫసల్ బీమా యోజన కింద నాలుగు కోట్ల మంది రైతులకు పంట బీమా సాయం అందుతోందని బడ్జెట్‌లో చెప్పారు. నిజానికి దేశంలో ఎక్కడ ఎలాంటి పంటలు పండుతున్నాయి. వాటికి ఎంత ఖర్చవుతుంది. రైతులు ఏంకోరుకుంటున్నారన్న చర్చ చేయడం లేదు. వ్యవసాయ చట్టాలు ఎత్తేశాక వాటి గురించి చర్చించడం లేదు. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడిందంటున్నారు. నిజానికి ఇదొక్కటే దేశాన్ని, ప్రజలను అగాధం లోకి నెట్టుతోందని ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిందన్న మాటలు శుద్ధ అబద్ధం. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించాల్సి ఉంది. బ్యాంకులను సంస్కరించాల్సిన అవసరం ఉంది. అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా బడ్జెట్‌ను రూపొందించడం జరిగిందన్న విషయంలో అబద్ధాలను అందంగా చెప్పారు. 2014కు ముందు దేశం అనేక సవాళ్లను ఎదుర్కొందన్న ఆర్థిక మంత్రి.. ఇప్పుడు పరిస్థితులు చక్కబడ్డాయని చెప్పడం మోసం చేయడం తప్ప మరోటి కాదు. పేదల అభివృద్ధే దేశ అభివృద్ధి. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందంటే వారు బాగుపడ్డ దాఖలాలు కనబడాలి. 80 కోట్ల మందికి ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ధి చెందిందో అర్థం చేసుకోవచ్చు. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని చెప్పకుండా ఉంటే బాగుండేది. కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నామంటేనే వారికి తగిన గిట్టుబాటు ధరలు, వ్యవసాయ పనిముట్లు అందడం లేదని అర్థం చేసుకోవాలి. ఇన్ని సమస్యలను చర్చించకుండా బడ్జెట్‌లో అంతా బాగుందని చెప్పడం ద్వారా భారత్ వెలిగిపోతోందని అంటే నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరని గుర్తించాలి.

### రోడ్డు ప్రమాదాలు నివారణ చర్యలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

రాజన్న సిరిసిల్ల యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03: రాజన్న సిరిసిల్ల జిల్లాలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా శనివారం రోజు సిరిసిల్ల పట్టణంలోని పాఠశాల విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలు నివారణ చర్యల పైన వ్యాసరచన పోటీలు కుసుమ రామయ్య జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల శివనగర్ సిరిసిల్లలో ట్రాఫిక్ ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ సెక్రటరీ మల్లారపు పురుషోత్తం, ఉపాధ్యాయులు పాకాల శంకర్, ట్రాఫిక్ కానిస్టేబుల్ పి విజయ్ కుమార్, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



దక్కగానే ఆవేశ పడతారని..బీఆర్ఎస్ నేతలపై విరుచుకుపడతారని అనుకున్నారు. కానీ రేవంత్ రెడ్డి పాలనపై మాత్రమే దృష్టి పెట్టారు. కానీ అనివార్యంగా కొన్ని విచారణలు చేపట్టాల్సి వచ్చింది. మేడిగడ్డ కుంగిపోవడంతో దానిపై విచారణను విజిలెన్స్ కు అప్పగించారు. ప్రాథమిక నివేదిక సిద్ధం అయిందని.. అందులో చాలా సంచలన విషయాలున్నాయని మీడియాకు లీక్ అయింది. ఆ తర్వాత హెచ్ఎండీఏలో చాలా కాలం చక్రం తిప్పిన శివబాలకృష్ణపై ఏసీబీ దాడుల్లో సంచలనాలు బయటపడ్డారు. అదే సమయంలో కేసీఆర్ కు అత్యంత సన్నిహితునిగా ముద్ర పడిన సోమేష్ కుమార్ పెద్ద ఎత్తున భూములు కొనుగోలు చేసినట్లుగా బయటకు వచ్చింది. వీటిపై ప్రభుత్వం దూకుడుగా వ్యవహరంచడం లేదు. నింపాదిగానే వ్యవహరిస్తోంది. రాజకీయాల్లో కక్ష సాధింపులు అనేవి ఎప్పుడూ ఎదుర్కొనే వారికే మేలు చేస్తాయి. ఇదే చరిత్ర చెబుతోంది. జైలుకు వెళ్లిన నేతలు ముఖ్యమంత్రులు అయ్యారు. రేవంత్ రెడ్డి తెలంగాణలో కేసీఆర్ కు ప్రత్యామ్నాయంగా నిలబడ్డారంటే.. అయనను కేసీఆర్ అంతగా టార్గెట్ చేయబట్టే. తాను కేసీఆర్ ను ప్రత్యర్థిగా ఎంచుకోలేదని.. తననే కేసీఆర్ ప్రత్యర్థిగా ఎంచుకున్నారని రేవంత్ రెడ్డి చెబుతూంటారు. రేవంత్ ను ఏదో చేయాలని టార్గెట్ చేయడంతో అదే అయనకు మేలు చేసింది. ఈ సూక్ష్మసిద్ధాంతం బాగాతెలుసు కాబట్టే రేవంత్ రెడ్డి పదవి చేపట్టగానే ఆవేశపడలేదు. అలా అని వదిలేయలేదని తాజా పరిణామాలను బట్టి అర్థమవుతుందని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. తెలంగాణలో సంచలనం సృష్టిస్తున్న ప్రతి కేసూ బీఆర్ఎస్ దగ్గరకు వెళ్తుందన్న వాదన వినిపిస్తోంది.

భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్న పదేళ్లలో హైదరాబాద్ చుట్టుపక్కల జరిగిన భూ దందాలపై లెక్కలేన్ని ఆరోపణలు ఉన్నాయి. స్వయంగా రేవంత్ రెడ్డి ఎన్నో ఆరోపణలు చేశారు. కోర్టుల్లో

అందుకే ఇదంతా వ్యూహాత్మకంగా రేవంత్ అమలు చేస్తున్న వ్యూహంగా భావిస్తున్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల ఔటర్ రింగ్ రోడ్ చుట్టూ వేల ఎకరాల్లో అవకతవకలు జరిగాయని చాలా కాలంగా తెలంగాణ ప్రతిపక్ష నేతలు ఆరోపణలు చేస్తూ వస్తున్నారు. సరైన సౌకర్యాలు లేకపోయిన హైరైజ్ అపార్టుమెంట్లకు అనుమతులు ఇవ్వడం దగ్గర్నుంచి ఎన్నో అవకతవకలు జరుగుతూనే ఉన్నాయి. ప్రభుత్వం మారగానే అన్నింటి లెక్క సరి చేస్తారని అనుకున్నారు . చేస్తున్నారు కూడా. కానీ ఎవరూ ఊహించని రీతిలో. కక్ష సాధింపు అనే ఆరోపణలు రాకుండా కింది స్థాయి నుంచి ఏం జరిగిందో బయటకు తీసుకంటూ వస్తున్నారు. అందులో భాగంగానే హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణను మొదట పట్టేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపార సామ్రాజ్యంలో శివబాలకృష్ణ గురించి తెలియని వారు ఉండరు. అయన లీలలు అన్నీ ఇన్ని కావు. అయన అరెస్టుతో ఒక్కొక్కటి బయటకు వస్తోంది. ధరణిని అడ్డం పెట్టుకుని చేసిన దందాలో భూముల్ని ఇష్టం వచ్చినట్లుగా సొంతానికి రాసుకోవడం.. రాజకీయ నేతలకు కావాల్సినట్లుగా చేయడం వంటివి చేశారన్న ఆరోపణలు కాంగ్రెస్ నేతలు చేశారు. కేసీఆర్ కు అత్యంత సన్నిహితుడిగా ముద్ర పడిన, ధరణి విషయంలో అన్నీ తానై వ్యవహరించిన సోమేష్ కుమార్ వ్యవహారం వెలుగులోకి వస్తోంది. రెరా సెక్రటరీగా బాలకృష్ణ ఉన్న సమయంలో ఛైర్మన్‌గా సోమేష్ కుమార్ ఉన్నారు. ఆ సమయంలోనే యాచారంలో 25 ఎకరాలు సోమేష్ భార్య గ్యాన్ ముద్ర పేరుతో రిజిస్టర్ అయినట్లు అధికారులు గుర్తించారు. యాచారంలోని సర్వే 249, 260లోని వ్యవసాయ భూమి సోమేష్ కుమార్ భార్య పేరుపై రిజిస్టర్ అయినట్లు తెలుస్తోంది. దీంతో ఈ ల్యాండ్‌పై ఏసీబీ వివరాలు సేకరించే పనిలో పడింది. బాలకృష్ణతో లాభాలు పొందిన అధికారుల చిట్టాను ఏసీబీ బయటకు తీస్తోంది. సోమేష్ కుమార్‌కు 25 ఏకరాల భూమి ఎలా

ద్వారా కొనలేదు. సాదాబైనామా ద్వారా భూమి కొన్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ వెబ్ సైట్ లో ఎన్ కంబరెన్స్ సర్టిఫికేట్ కోసం చేస్తే కనిపించడం లేదు. కానీ సరైన పద్ధతిలోనే భూమిని కొనుగోలు చేసినట్లు సోమేష్ కుమార్ చెబుతున్నారు. తనకున్న ఇల్లు అమ్మి స్థలం కొనుగోలు చేసినట్లు పేర్కొంటున్నారు. ఎకరం రెండు లక్షలకే కొనుగోలు చేసినట్లుగా రికార్డులు చెబుతున్నాయి. ఈ అర్థిక లావాదేవీల గురించి మొత్తం బయటకు లాగే అవకాశం కనిపిస్తోంది. నిజానికి శివబాలకృష్ణ చిన్న చేపేనని కాంగ్రెస్ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. గతంలో జరిగిన భూ లావాదేవీలు.. ఇతర అంశాలపై సమగ్ర సమాచారం ఉన్న కాంగ్రెస్ పెద్దలు కింది స్థాయి నుంచి నరుక్కుంటూ వస్తున్నారని అంటున్నారు. నేరుగా కేసీఆర్ లేదా కేటీఆర్ ను టార్గెట్ చేస్తే కక్ష సాధింపు అనే ప్రచారం జరుగుతుంది. రాజకీయాల్లో ఇలాంటి కక్ష సాధింపులు .. వారికి ఉపయోగపడతాయి. సానుభూతి కోసం ప్రయత్నిస్తారు. కానీ ఇక్కడ రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అలాంటి సానుభూతి అస్త్రాన్ని ఇవ్వడానికి సిద్ధం గా లేదని చెబుతున్నారు. మొత్తం ఏసీబీ ద్వారా స్కాం మూలాల నుంచి తవ్వుకుంటూ వస్తున్నారని దర్యాప్తులో అది కేసీఆర్, కేటీఆర్ వద్దకు చేరుతుందని.. దాని వల్ల ప్రభుత్వం ఎలాంటి కక్ష సాధింపులు పాల్పడటం లేదని ప్రజలకు అంచనాకు వస్తారని నమ్ముతున్నారు. భూముల విషయంలో కేసీఆర్, కేటీఆర్ కు తెలియకుండా హెచ్ఎండీలో ఎలాంటి అనుమతుల రావడం.. ఫైల్స్ కదలడం వంటివి జరిగేవి కాదు. లోక్‌సభ ఎన్నికలు జరిగే వరకూ.. గుట్టు అంతా బయటకు లాగే ప్రయత్నం చేస్తారని.. ఎన్నికలు ముగిసిన తర్వాత అసలు రాజకీయం ప్రారంభిస్తారని అంటున్నారు. మొత్తంగా కేసులు.. వ్యవహారాలు రాబోయే రోజుల్లో తెలంగాణ రాజకీయాల్లో సంచలనంగా మారే అవకాశం ఉంది.

కెజిహెచ్ మార్చురీ వద్ద రమణయ్య బంధువులను పరామర్శించారు. అనంతరం గంటా శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ.. రమణయ్య హత్య దారుణమని, నిందితులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఒక్కప్పుడు రాయలసీమలో చూసే భూ మాఫియా.. ఇప్పుడు విశాఖలోకి వచ్చేసిందన్నారు. విశాఖకు విష సంస్కృతి తీసుకొచ్చారని, ఒక రెవిన్యూ అధికారికి ప్రాణ రక్షణ లేకపోవడం భాదకరమని అన్నారు. విశాఖలో ఒక ఎంపీ కుటుంబాన్ని 48 గంటలు చిత్రహింసలు పెడితే.. కనీసం సీఎం జగన్ ఒక్క సమీక్ష కూడా జరపలేదని.. అప్పుడే స్పందించి ఉంటే ఈ స్థితి వచ్చేది కాదని గంటా శ్రీనివాసరావు అన్నారు. హోం మంత్రి ఎక్కడో, డీజీపీ ఎక్కడో తెలియడం లేదని.. వారు విశాఖకు వచ్చి బాధిత కుటుంబాన్ని పరామర్శించాలని డిమాండ్ చేశారు. విశాఖను పరిపాలన రాజధానిగా కాకుండా.. క్రైమ్ క్యాపిటల్‌గా మార్చారన్నారు. ప్రభుత్వ పెద్దల హస్తం దీని వెనుక ఉందని అనుమానం వ్యక్తం చేశారు. సాధారణ పౌరుడుకి అన్యాయం జరిగితే సీఎం స్పందించాలని, అటువంటిది మండల మేజిస్ట్రేట్ హత్యకు గురైతే ముఖ్యమంత్రి నుంచి ఎలాంటి స్పందన లేదని గంటా శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో విమర్శించారు. కాగా విశాఖలో ల్యాండ్ మాఫియా రెచ్చిపోయింది. చినగదిలి రూరల్ తహసీల్దార్ సనపల రమణయ్యను దారుణంగా హత్య చేశారు. కొమ్మాది చరణ్ క్యాస్టల్‌లో ఈ ఘటన సంచలనం రేపింది. కొమ్మాదిలో తన ఇంట్లో ఉన్న రమణయ్యపై నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి రాడ్‌లతో దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన అయనను కుటుంబ సభ్యులు అపోలో అస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందారు. సీపీ రవిశంకర్ అయన్నర్ ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. మండల మేజిస్ట్రేట్‌కే భద్రత కరువైంది. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ సీరియస్ అయ్యారు.

# పెద్దపల్లి ఎంపీ సీటు ఎవరికి

**కరీంనగర్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03:** టీఆర్ఎస్ లో పెద్దపల్లి ఎంపీ సీటుపై రాజకీయంగా ఉత్కంఠ రేపుతోంది. పెద్దపెల్లి ఎంపీ వారిలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ దిగుతారని ప్రచారం జరుగుతుంది. వెంకటేష్ నేతకు ఈసారి గెట్ గ్యారెంటీ లేదు అంటున్నాయి పార్టీ వర్గాలు. దీంతో కొప్పుల ఈశ్వర్ కు టికెట్ ఇస్తే వెంకటేష్ పోటీ నుంచి తప్పుకుంటారు అంటున్నాయి. పెద్దపల్లి టికెట్ ను త్వరలో ఫైనల్ చేయనుంది బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం.పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి ఈసారి ఎవరు దిగబోతున్నారని ఆసక్తికరంగా మారింది. పెద్దపల్లి టీఆర్ఎస్ కు సంబంధించి సిట్టింగ్ ఎంపీ స్థానాన్ని మార్చబోతున్నారని ఇప్పటికే పార్టీ వర్గాల్లో చర్చ మొదలైంది. అయితే ఈ నేపథ్యంలోనే సిట్టింగ్ ఎంపీ అయినటువంటి వెంకటేష్ నేతకు కాకుండా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను బరిలోకి దింపబోతున్నారని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతుంది. ఈ నేపథ్యంలో సిట్టింగ్ ఎంపీ ఉన్నటువంటి వెంకటేష్ నేత ఇలాంటి నిర్ణయం తీనుకోబోతున్నారు. రాజకీయపరంగా ఓవైపు పార్టీ తీసుకున్నటువంటి నిర్ణయానికి కట్టుబడి ఉంటారా లేదా మరొక పార్టీ నుంచి ఎంపీగా బరిలోకి దిగుతారా లేకపోతే ప్రస్తుతం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కి ప్రత్యర్థిగా నిలబడబోతున్నారా అన్న విషయం ఆసక్తికరమైన చర్చగా మారింది. ప్రస్తుతం సిట్టింగ్ ఎంపీగా ఉన్న వెంకటేష్ నేత మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పార్టీలో గురు శిష్యులుగా అనుబంధంగానే పార్టీలో కొంతమంది నేతలు కొనియాడుతుంటారు. 2018 ఎన్నికల్లో చెన్నూరు ఎమ్మెల్యేగా వెంకటేష్ నేత పోటీ చేయడం జరిగింది అ సమయంలో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి పరాజయం పాలయ్యారు. అనంతరం వెంకటేష్ నేత రాజకీయ పరిణామాలతో బీఆర్ఎస్ గూటికి చేరారు అప్పటి పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపెల్లి ఎంపీగా పోటీ చేశారు విజయం సాధించడం జరిగింది ఆ తర్వాత ఎంపీ గానే కొనసాగుతున్నప్పటికీ తనకంటూ ఇమేజ్ క్యాడర్ సంపాదించుకోకపోవడం పెద్దపెల్లి నియోజకవర్గంలో చాలావరకు పరిచయం లేకపోవడంతో వెంకటేష్ నేతకు మైనస్ గా మారిందని చర్చ సాగుతోంది ఈ నేపథ్యంలోనే సిట్టింగ్ ఎంపీ స్థానాన్ని మార్చాలని పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకున్నట్లుగా సమాచారం అందుతుంది దీంతో బలమైన నాయకుడు అయినటువంటి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు ఈసారి అవకాశం కల్పించే విధంగా అధిష్టానం నిర్ణయం తీసుకున్నట్లుగా చర్చ సాగుతుంది.మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కార్మిక నాయకుడిగా రాజకీయ రంగ ప్రవేశం ప్రవేశం జరిగింది. మేడారం నియోజకవర్గం కావచ్చు ధర్మపురి నియోజకవర్గం పార్లమెంటు పరిధిలోని చాలా ప్రాంతాల్లో పర్యటించారు. మంత్రి కాక కూడా కొనసాగించారు కార్మిక వర్గంలో బలమైన పట్టున్న నాయకుడిగా కొప్పుల ఈశ్వర్ కు పేరు ఉంది. ఇవన్నీ కూడా కొప్పులకు మైలేజ్ అనుకూలించే అవకాశం ఉండడంతో అందుకే కొప్పుల ఈశ్వర్ ఈసారి బరిలోకి దింపాలని వీఆర్ఎస్ అధిష్టానం నిర్ణయం తీసుకుందని తెలుస్తుంది.

ఎందుకంటే కాంగ్రెస్ పార్టీ బిజెపికి బలమైన అభ్యర్థి లేకపోవడం మరొకసారి విజయం సాధించాలని బీఆర్ఎస్ నేత కేసిఆర్ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో ఈ నేపథ్యంలో కొన్ని స్థానాలు మార్పు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అందుకే పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిని మార్చేందుకు అధినేత కేసిఆర్ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తుంది. అందుకే బలమైన అభ్యర్థి కొప్పుల ఈశ్వరుని బరిలోకి దించనున్నట్టు తెలుస్తుంది మారిన ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఒకవైపు బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ బరిలోకి దిగితే బిజెపి కాంగ్రెస్ ఎవరిని బరిలోకి దింపుతారనే విషయమైతే సస్పెన్స్ గా మారింది.

# ఆసక్తికరంగా నెల్లూరు రాజకీయం

**నెల్లూరు సిటీలో అనిల్ స్థానంపై చర్చ**
**వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని దింపుతారన్న ప్రచారం**




**నెల్లూరు యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03:** ఎపిలో సిఎం జగన్ అభ్యర్థుల మార్పుతో చేస్తున్న కసరత్తు ఏ మేరకు ఫలిస్తుందన్న ఎన్నికల్లో వచ్చే ఫలితాలతోనే అంచనావేయగలం. అయితే అభ్యర్థులను మార్చకపోవడం వల్లనే ఓటమి పాలయ్యామన్న తెలంగాణ అనుభవాన్ని జగన్ బాగా వంటబట్టించుకుని ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో అనేకమంది ఎమ్మెల్యేల సీట్లను మార్చారు. అలాగే ఎంపి సీట్లను మారుస్తున్నారు. జిల్లాలకు జిల్లాలను మార్చేస్తున్నారు. ఈ క్రమంలో చేస్తున్న విన్యాసాలతో అనేకమంది పార్టీని వీడిపోతున్నారు. కొందరు ఎదురుతిరుగుతున్నారు. తాజాగా మాజీమంత్రి అనిల్ కుమార్ యాదవ్‌ను నెల్లూరు నుంచి నరసరావుపేట ఎంపి స్థానానికి మార్చారు. అలాగే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఒంగోలుకు షిఫ్ట్ చేశారు. అనిల్ కుమార్ యాదవ్ నెల్లూరు సిటీ నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా కూడా పనిచేశారు.. అయితే ఈ ఎన్నికల్లో నరసారావుపేట ఎంపీగా బరిలోకి దిగబోతున్నారు. ఇటీవల వైసీపీ ప్రకటించిన జాబితాతో ఇది తేలిపోయింది. ఇప్పుడు నెల్లూరులో అనిల్ స్థానంలో ఎవరు పోటీ చేయబోతున్నారు..? సీఎం జగన్ రెడ్డి మనసులో ఎవరున్నారనే చర్చ నెల్లూరు సిటీలో జరుగుతున్నది. ఇక్కడ్నుంచి పోటీ చేయడానికి ఎవరెవరు రంగం సిద్ధం చేసుకున్నారు..? జగన్ పరిశీలనలో ఎవరెవరున్నారు..అన్నది ఆసక్తిగా మారింది. నెల్లూరు సిటీలో మొదట్నుంచీ రెడ్డి సామాజిక వర్గానిదే పైచేయి. 1972 నుంచీ ఇక్కడ ఆ సామాజిక వర్గానిదే పెత్తనం. 2014, 2019 ఎన్నికల్లో మాత్రమే సీన్ మారింది. వైసీపీ తరపున రెండుసార్లు అనిల్ కుమార్ యాదవ్ పోటీచేసి గెలుపొందారు. బీసీ సామాజిక వర్గం, యూత్‌లో మంచి ఫాలోయింగ్ ఉండటంతో దీన్ని క్యాష్ చేసుకున్న జగన్ రెండు పర్యాయాలు సీటిచ్చి అనిల్‌ను గెలిపించుకున్నారు కానీ.. 2024లో మాత్రం పరిస్థితి లేదని తెలుస్తోంది. ఎలాగో గెలిచే సీటే కదా అని అతిగా ఆలోచించి అనిల్‌కు స్థానం చలనం చేసిందో లేకుంటే.. మరొకటి ఆశించి హైకమాండ్ ముందుకెళ్లిందో తెలియట్లేదు. ఈసారి టీడీపీ తరపున మాజీ మంత్రి నారాయణ పోటీచేస్తున్నారు. ఇక వైసీపీ నుంచి ఎవరు బరిలోకి దిగుతున్నారన్నది పెద్ద ప్రశ్నార్థకంగా మారింది. అనిల్‌ను అధిష్టానం సైడ్ చేయడంతో పక్కా సీటు తమదేనని టీడీపీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో వైసీపీ ఓడిపోయే మొదటి సీటు సిటీయేనని సోషల్ మీడియాలో పెద్ద చర్చే నడుస్తోంది. నారాయణ.. ఆర్థికంగా, రాజకీయంగా అంతకుమించి మంచి పేరున్న వ్యక్తి. దీంతో ఇక్కడ్నుంచి ఎవర్ని బరిలోకి దింపితే బాగుంటుందని వైసీపీ హైకమాండ్ సర్వేలు చేయించిందని అంటున్నారు. ఇవన్నీ నిశితంగా పరిశీలించిన తర్వాత రెడ్డి సామాజిక వర్గానికి ఇవ్వాలని జగన్ నిర్ణయించారని ప్రచారం సాగుతోంది. రాజ్యసభ సభ్యుడిగా ఉన్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి భార్య వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేరును జగన్ రెడ్డి పరిశీలిస్తున్నట్లు సమాచారం. వేమిరెడ్డి కుటుంబానికి జిల్లాలో కాస్తో కూస్తో పేరుండటం, సేవా కార్యక్రమాలతో ప్రజల్లో ఉండటం, ఆర్థిక నేపథ్యాన్ని పరిగణనలోనికి తీసుకుని అమెకు టికెట్ కేటాయించడానికి హైకమాండ్ రంగం సిద్ధం చేసిందని అంటున్నారు. ఎందుకంటే.. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రాజ్యసభ పదవీకాలం రెండు, మూడు నెలల్లో ముగియనుంది. అయన నెల్లూరు లోక్‌సభ నుంచి పోటీచేస్తున్నారు. దీంతో అదే పార్లమెంట్ పరిధిలోకి వచ్చే నెల్లూరు సిటీ నుంచి ప్రశాంతిని నిలబెడితే గెలుపు అవకాశాలు మెండుగా ఉన్నాయని అధిష్టానం యోచిస్తోందని ప్రచారం సాగుతోంది.

# బిఆర్ఎస్‌కు వరుస షాక్‌లు



**పార్టీకి గుడ్‌బై చెప్పిన మాజీ డిప్యూటి సిఎం రాజయ్య**
**పార్టీలో అవమానాఆలు భరించలేకే వీడుతున్నట్లు వెల్లడి**
**త్వరలోనే కాంగ్రెస్‌లో చేరుతారనే ప్రచారం**

**జనగామ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03:** బిఆర్ఎస్‌కు మరో షాక్ తగిలింది. స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య భారాసను వీడుతున్నట్లు ప్రకటించారు. బిఆర్ఎస్‌కు మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య రాజీనామా చేశారు. కొంతకాలంగా పార్టీలో అవమానాలను భరిస్తున్నానని, ఇక తట్టుకోలేక బటయకు రావాలని నిర్ణయించుకున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్‌లో చేరతారనే ప్రచారం జరుగుతోంది. లోక్‌సభ ఎన్నికల వేళ ఇది చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తాను పార్టీలో అసంతృప్తిగా ఉన్న మాట వాస్తవమేనని చెప్పారు. ప్రస్తుతానికి ఏ పార్టీలో చేరట్లేదని స్పష్టం చేశారు.'భారాసలో మానసిక క్షోభకు గురయ్యా. పార్టీలో నాకు సరైన గుర్తింపు లభించడం లేదు. పార్టీ అధినాయకత్వాన్ని కలిసే అవకాశమే దక్కడం లేదు. కార్యకర్తల నుంచి ఒత్తిడి ఉంది. వారితో చర్చించి భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటా. పార్టీ విధివిధానాలు నచ్చట్లేదు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలుస్తామనడం సరికాదు. నేను 15 ఏళ్లు కాంగ్రెస్‌లోనే ఉన్నాను. కాంగ్రెస్‌లో ఉండి తెలంగాణ కోసం పోరాడా. పరిచయాలు ఉన్నంత మాత్రాన పార్టీ మారతాననడం సమంజసం కాదు' అని ఆయన అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 'ఇంతకాలం బీఆర్ఎస్ పార్టీకి వీరవిధేయుడిగా ఉన్నాను. నాకు చేసిన అవమానం మానసిక వేదనను, భరించలేని బాధను కలిగించింది. ప్రస్తుత పార్టీ విధివిధానాలు నచ్చడం లేదు. అందుకే రాజీనామా చేయాలని నిర్ణయం తీసుకున్నాను. అతి త్వరలో కేసీఆర్‌కు నా రాజానామా లేఖ పంపిస్తా. నాకు టికెట్ ఇవ్వకపోవడం కారణంగా మాదిగ సామాజికవర్గ అస్తిత్వం మీద దెబ్బపడింది. నా సామాజిక వర్గానికి క్షమాపణలు చెబుతున్నా. ఆరు నెలలుగా ఎంతో మానసిక క్షోభకు గురవుతున్నాను. అధిష్టానం మాట్లాడుతుందని.. స్పందిస్తుందని ఎదురుచూశా. కానీ, ఎన్నికలు జరిగినప్పటి నుంచి ఎలాంటి స్పందన లేదు. ఉప ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించినా... 2023 ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకుండా అవమానం చేసినా... విధేయుడిగా ఉన్నానన్నారు. ముఖ్య నేతలు ప్రజలతీర్పు అంగీకరించకపోవడం కలిచి వేసిందని, క్షేత్ర స్థాయిలో బీఆర్ఎస్ పార్టీకి ఆదరణ కరువైందన్నారు. స్థానిక, రాష్ట్ర నాయకత్వం లోపంతో కార్యకర్తలు, నాయకులు కష్టాల పాలవుతున్నారని, ప్రజా సమస్యలు కేసీఆర్ దృష్టికి తీసుకుపోయే పరిస్థితి ఈరోజుకీ లేదన్నారు. మాదిగ ఆస్థిత్వంపై దెబ్బ కొట్టేలా బీఆర్ఎస్ పార్టీ కుట్రలు చేస్తోందని తాటికొండ రాజయ్య ఆరోపించారు.ఇక ముమ్మందు బీఆర్ఎస్‌కు మరింత గడ్డుకాలం తప్పదు. ఏ పార్టీలో చేరబోయేది త్వరలో ప్రకటిస్తా. నా అనుచరులు, సామాజిక వర్గ నేతలతో మరోసారి మట్లాడాలి' అని రాజయ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. కాగా, సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ఈ నెల 10వ తేదీన కాంగ్రెస్‌లో చేరడానికి సిద్ధమైనట్లు సమాచారం. కాగా తాటికొండ రాజయ్య బీఆర్ఎస్ నుంచి స్టేషన్ ఘనపూర్ అసెంబ్లీ టికెట్ దక్కకపోవడంతో అప్పటి నుంచి ఆయన అసంతృప్తిగా ఉన్నారు. తెలంగాణ తొలి ఉపముఖ్యమంత్రిగా రాజయ్య పనిచేశారు. ఆయన రాజీనామాతో వరంగల్‌లో రాజకీయ సమీకరణాలు మారనున్నాయి.

# మెగా మెడికల్ క్యాంపు

**మంచిర్యాల యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03:** దియాలిబై లాల్చందు గౌరీ చారిటబుల్ ట్రస్ట్ వారు మల్లారెడ్డి మెడికల్ కాలేజీ అనుసంధానం తో న్యాయవాదుల సహకారంతో శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మందమర్రి మరియు జిల్లా అడ్వకేట్స్ కి హెల్త్ క్యాంపు నిర్వహించారు. అనంతరం న్యాయవాధులకు ప్రశంస పత్రాలు ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొత్త సత్తయ్య. న్యాయవాదులు రంజిత్ గౌడ్. సెల్వరాజ్ శ్రీరామ్. కనకయ్య మురళి కృష్ణ.రవికుమార్. సధయ్య. తదితరులు పాల్గొన్నారు...




అమరావతి యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03: ఏపిలో ఎవరు ఎవరితో పొత్తు పెట్టుకుంటారన్నది తెలియడం లేదు. కేవలం టిడిపి, జనసేన పొత్తులు మాత్రమే పొడిచా యి. బిజెపి ఎవరితో ఉ ంటుందో తెలియదు. జనసేన తమతోనే అంటున్నా..అలాంటి ప్రయత్నాలు ముందుకు సాగడం లేదు. షర్మిల రాకతో కాంగ్రెస్ కూడా చురుకుగా మారింది. ఈ క్రమంలో రానున్న ఎన్నికల్లో చతుర్ముఖ పోటీ తప్పేలా లేదు. కాంగ్రెస్, వైకాపా, బిజెపి, టిడిపి కూటమిలు పోటీ పడబోతున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ వచ్చే ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసేందుకు సిద్ధమవుతోందనే అనిపిస్తోంది. జనసేన, టీడీపీతో కలిసి పోటీ చేయాలని ఆ పార్టీ నాయకులతోపాటు బీజేపీలోని ముఖ్య నాయకు లు భావించారు. కానీ, ఇందుకు కేంద్ర అధినాయకత్వం సుముఖత వ్యక్తం చేయడం లేదు. గడిచిన కొన్నాళ్ల నుంచి ఏపీలో పొత్తులతోనే బీజేపీ రాజకీయాలను నెరుపుతోంది. మిగిలిన రాష్ట్రాల మాదిరిగా ఏపీలో కనీస స్థాయిలో పార్టీ పుంజుకోవడం లేదు. దీనికి కారణం పొత్తులేనని ఆ పార్టీ అగ్రనాయకత్వం భావిస్తోంది. పొత్తు ఉన్నప్పుడు ఒకటి, రెండు స్థానాల్లో విజయం సాధించడం.. లేకపోతే కనీస స్థాయిలో ఓట్లు, సీట్లు సాధించలేని పరిస్థితిలో పార్టీ ఉండడం పట్ల అగ్రనాయకత్వం దృష్టి సారించింది. ఈ పరిస్థితిలో మార్పు రావాలంటే ప్రధాన పార్టీలు నుంచి కీలమైన వ్యక్తులను పార్టీలోకి తీసుకురావడంతోపాటు ఒంటరిగా ఎన్నికల్లో పోటీ చేయడం ఉ త్తమమమని ఆ పార్టీ కేంద్ర నాయకత్వం భావిస్తున్నట్టు చెబుతున్నారు. ఇప్పటికిప్పుడు సీట్లు రాకపోయినా పార్టీ కేడర్‌కు రాష్ట్రంలో ఎదిగే ప్రయత్నాన్ని బీజేపీ చేస్తోందన్న భావనతో క్షేత్రస్థాయిలో గట్టిగా పని చేసేందుకు అవకాశముంటుందని చెబుతున్నారు. ఆ దిశగా ఇప్పుడు బీజేపీ చర్యలను ముమ్మరం చేసినట్టు చెబుతున్నారు. ఇకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 25 పార్లమెంట్ స్థానాలు పరిధిలో బీజేపీ పార్టీ కార్యాలయాలను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. రానున్న ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసే ఉద్దేశంతో బీజేపీ అధిష్టానం ఉ ండడంతోనే ఈ దిశగా చర్యలు తీసుకుంటున్నట్టు చెబుతున్నారు. టీడీపీ, జనసేనతో పొత్తు ఉంటుందని బీజేపీలో కొంత మంది నేతలు బలంగా విశ్వసిస్తూ వచ్చారు. బీజేపీ అధినాయకత్వం ఆదేశాలతో ... పార్టీల్లోని ముఖ్య నాయకులను ఆహ్వానించడం ద్వారా స్థానికంగా కొంత బలోపేతం కావచ్చని పార్టీ నాయకత్వం భావిస్తోంది.

ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, విశాఖలోని ఉత్తర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు వంటి వారంతా ఉమ్మడిగా పోటీ ఉంటుందని బలంగా విశ్వసించారు. కానీ, బీజేపీ తాజాగా తీసుకుంటున్న నిర్ణయాలు దానికి వ్యతిరేకంగా ఉండడంతో వీరి ఆలోచన ఎలా ఉండబోతుందన్న దానిపైనా ఆసక్తి నెలకొంది. బీజేపీ రాష్ట్రంలో ఒంటరిగా పోటీ చేయాలన్న ఆలోచన వెనుక బలమైన కారణం ఉన్నట్టు చెబుతున్నారు. బలమైన అభ్యర్థులతో పోటీలోకి వెళితే క్షేత్రస్థాయిలో బలంపై ఒక అంచనాకు వచ్చి.. 2029 నాటికి రోడ్ మ్యాప్ వేయాలన్నది వారి మొదటి లక్ష్యం. ఏపీలో గెలిచే సీట్లుపై బీజేపీ ఎప్పుడూ లెక్క పెట్టుకోలేదు. ఇక్కడ ఏ పార్టీ గెలిచినా తమకే సహకారాన్ని అందించేందుకు ఉ వ్విళ్లూరుతున్న నేపథ్యంలో పొత్తుకు వెళ్లాల్సిన అవసరం ఏమిటన్న భావనలో ఆ పార్టీ అగ్రనాయకత్వం ఉండడం వల్లే.. కలిసి పోటీ చేయడంపై అగ్రనాయకత్వం సానుకూలతను వ్యక్తం చేయడం లేదని ఆ పార్టీ ముఖ్య నాయకులు చెబుతున్నారు. ఇప్పటి వరకు ఉన్న రాజకీయ సమీకరణాలు ప్రకారం పొత్తు లేనట్టే కనిపిస్తోంది.

మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీని గెలిపించడం కోసం సీఎం రేవంత్ రెడ్డి.. పాలమురును ఎడారిగా మార్చబోతున్నాడని ఆరోపించారు. దీనిని అడ్డుకోకపోవడం దురదృష్టకరమని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై వెనక్కి తగ్గకపోతే రైతుల పక్షాన నిలబడి ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కృష్ణాజలాల నిర్వహణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వమే తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## రేషన్ డీలర్ మండలం అధ్యక్షునికి తిరుపతయ్య కు ఘనంగా సన్మానం

నాగర్ కర్నూల్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03: డీలర్ల అసోసియేషన్ లింగాల మండలం అధ్యక్షునిగా వాడకట్టు తిరుపతయ్య ని ఏకగ్రీవంగా డీలర్ల అందరం కలిసి అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగింది ఇందులో మండలానికి సంబంధించిన జిల్లా రేషన్ డీలర్ల ఉపాధ్యక్షులు రఘురాములుడీలర్స్ ఎల్ల గౌడ్ శ్రీనివాసులు ఇగ్బాల్ సువర్ణ అనురాధ చాంది భాయ్ సాయమ్మ వెంకటరమణ శంకర్ బి ప్రదీప్ కుమార్ శేఖర్ అరవింద్ గౌడ్ అందరూ కలిసి ఏకగ్రీవంగా వీ తిరుపతయ్య ని లింగాల డీలర్ల అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో రేషన్ డీలర్ లు తిరుపతయ్య కు ఘనంగా సన్మానించారు.

# ఎన్నికల ముందు నిరుద్యోగలుకు టోపీ

### డిఎస్సీ పేరుతో మరోమారు వంచన
### నియామకాలపై ఐదేళ్లుగా కాలయాపన

అమరావతి యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03: ఎన్నికల ముందు డిస్సీ వంటి ఉద్యోగాల కల్పనపై ఇప్పుడు సర్వత్రా విమర్శలు వస్తున్నాయి,. ఇదంతా జగన్ ఎన్నికల ఎత్తుగడగా విమర్శలు చేస్తున్నారు. తాము అధికారంలోకి రాకమునుపు, చంద్రబాబు ఏలుబడిలో రాష్ట్రం ఉన్నప్పుడు- ఉద్యోగ, నిరుద్యోగ బృందాల అకట్టుకునేలా జగన్ ప్రకటన చేశారు రాష్ట్రంలో 23 వేల ఉ పాధ్యాయ ఖాళీలు ఉండగా, వాటిని భర్తీ చేయకుండా చంద్రబాబు ఏం చేస్తున్నారంటూ ప్రశ్నలు గుప్పించారు. తాము అధికారంలోకి వచ్చీ రాగానే మెగా డీఎస్సీని ప్రకటించి, అటు పాఠశాల విద్యను, ఇటు ఉపాధ్యాయ అభ్యర్థుల జీవితాలను ఉద్ధరిస్తామని హామీలు గుప్పించారు. కానీ, పీఠం ఎక్కాక ఆ విషయం పూర్తిగా మర్చిపోయారు. ఎన్నికల ఢంకా మోగనున్న నేపథ్యంలో బుధవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ ఎంపిక ప్రక్రియను ప్రకటించింది. మొత్తం 6,100 పోస్టులను భర్తీ చేస్తామని, దశల వారీగా టెట్, అ తదుపరి డీఎస్సీ నిర్వహిస్తామని, ఒకట్రెండు రోజుల్లోనే నోటిఫికేషన్ వెలువరిస్తామని తెలిపింది. ఎన్నేళ్లుగానో ఎదురుచూస్తున్న ఉ పాధ్యాయ అభ్యర్థులకు ఈ వార్త గొప్ప ఉత్సాహాన్ని కలిగించాలి. కానీ, అందుకు బదులు భారీ ఆశల మీద నీళ్లు కుమ్మరించిన నిరాశా భావన వారిని ఆవరించింది. అభ్యర్థుల ఆశలకు తగ్గట్టుగా కాక అధికార పార్టీ ఎన్నికల అవసరాలకు తగ్గట్టుగా, తూతూమంత్రంగా ఈ ప్రకటన ఉండటమే అందుకు కారణం.ఏదో ఒక విధంగా నిరుద్యోగులను మభ్యపెట్టటమే జగన్ ప్రభుత్వ ఉ ద్దేశంగా కనిపిస్తోంది. అదే సమయంలో 2025 జూన్ నుంచి అంతర్జాతీయ స్థాయి బోధన అందిస్తున్నామంటూ ఇంటర్నేషనల్ బాకలారియట్ (ఐబి) ప్రతినిధులతో ఒప్పందం చేసుకోవడం ప్రభుత్వ విద్యారంగంలోకి ప్రయివేటును చొప్పించటమే అవుతుంది. ఇప్పటికే బైజూస్‌తో ఒప్పందం ఉండనే ఉంది. ఒకవైపు ప్రభుత్వ ఉ పాధ్యాయులను కుదించటం, మరోవైపు ప్రభుత్వ విద్యాసంస్థల్లోకి కార్పొరేట్లను చొప్పించటం ఆందోళన కలిగించే అంశం. వివిధ వృత్తివిద్యల్లో శిక్షణ పొందిన వారు, ఉన్నత విద్యార్హతలు ఉన్నవారూ అందుకు తగిన ఉద్యోగాల్లో చేరి, స్థిరపడాలనుకోవడం సహజం. కానీ, అందరికీ, అన్నిటికీ సచివాలయ ఉద్యోగ కల్పనే గొప్ప ఘనతగా రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసుకుంటోంది. గ్రామ సచివాలయాల్లో లక్షా 34 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పుకుంటోంది. గతేడాది జరిగిన వైజాగ్ సమ్మిట్లో 13 లక్షల కోట్ల పెట్టుబడులతో, 6 లక్షల ఉద్యోగాలను కల్పించే 340 ఒప్పందాలు జరిగాయని సాక్షాత్తూ రాష్ట్ర ముఖ్యమంత్రే అప్పట్లో గొప్పగా చెప్పారు. ఏడాది కాలం గడిచినా అందులో నాలుగో వంతు అయినా అమల్లోకి రాలేదు. ఒకపక్క పెద్ద సంఖ్యలో నిరుద్యోగులు ఎదురుచూస్తున్నప్పుడు చేయాల్సింది చేయకుండా తాము చేసిందే గొప్పన్నట్టు టాం టాం వేసుకోవడం అర్థరహితం, మోసపూరిత అని నిరుద్యోగులు విమర్శలు చేస్తున్నారు. పాఠశాల విద్యలో పెను మార్పులు తెస్తున్నామంటూ హడావిడి చేయటం నిత్యకృత్యంగా పెట్టుకున్నారు. విలీనం పేరుతో వేలాది పాఠశాలలను మూసేసి, పోస్టులను కుదించారు. ఆంగ్ల మాధ్యమంలో బోధన, పాఠశాలలకు హంగులూ అలంకరణ ? ఇత్యాది అంశాలపై ప్రచారార్భాటం చేశారు. బోధనకు అవసరమైన పోస్టుల భర్తీని మాత్రం సంపూర్ణంగా విస్మరించారు. దీంతో, ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఐదారు లక్షల మంది ఉపాధ్యాయ అభ్యర్థులకు మరో ఐదేళ్ల వయసు మీరింది. ప్రభుత్వ ఉద్యోగం పొందగలమన్న ఆత్మవిశ్వాసం వారిలో రోజురోజుకూ సన్నగిల్లుతోంది. ఈ దశలో ప్రభుత్వం ఉన్న ఖాళీలను దాచిపెట్టి, కంటితుడుపు చర్యగా పోస్టుల భర్తీని ప్రకటించటం నిరుద్యోగులను మోసగించటమే! పైగా చంద్రబాబు హయాంలో మొదలు పెట్టిన అరకొర జీతపు రెండేళ్ల అప్రెంటిస్ పద్ధతిని మళ్లీ తీసుకురావడం మరీ అన్యాయం. ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాల పోరాటంతో 2010లో రద్దు చేయబడ్డ ఆ విధానాన్ని మళ్లీ అమలు చేయబూనటం ఘోరం. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు అని చెప్పిన మోడీ, ప్రతి ఏటా జనవరిలో జాబ్ కేలండరు అని ఊరించిన జగనూ మాట మీద నిలబడలేక పోయారు.

# బాలినేని.. ఎందుకంత ప్రాధాన్యం



ఒంగోలు యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03: వైఎస్సార్సీపీకి మాజీ మంత్రి బాలినేని కొరకరాని కొయ్యగా మారారు. ఓ వైపు బంధుత్వం.. మరోవైపు రాజకీయంగా పట్టు ఉండటంతోనే బాలినేని పంతం ఇన్నాళ్లు నెగ్గిందా?వైసీపీ అభ్యర్థుల ఎంపిక విషయంలో ఏ జిల్లాలో లేనన్ని సమస్యలు ప్రకాశం జిల్లాలో తలెత్తాయి. ఒకప్పుడు ఉమ్మడి ప్రకాశం జిల్లాను తన కనుసన్నల్లో నడిపించిన బాలినేని ఇప్పుడు అసంతృప్తితో రగిలిపోతున్నారు.ఒంగోలు ఎంపీ అభ్యర్థిత్వం విషయంలో మాగుంట శ్రీనివాసులురెడ్డి కోసం తీవ్రంగా ప్రయత్నించి బాలినేని భంగపడ్డారు.చివరి వరకు మాగుంట అభ్యర్థిత్వం కోసం విశ్వ ప్రయత్నాలు చేసినా అవి ఫలించలదు. చివరకు తన కుమారుడికి టిక్కెట్ ఇప్పించుకోవాలని చేసిన ప్రయత్నాలు కూడా సఫలం కాలేదు.మాగుంట ఎంపీ అభ్యర్థి అయితే జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకూ లాభమనే ఉద్దేశంతోనే తాను పట్టుబట్టానని బాలినేని శ్రీనివాసరెడ్డి చెప్పారు. జిల్లాలోని ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు మాగుంట విషయంలో పట్టీపట్టనట్లు వ్యవహరిస్తుంటే, తాను మాత్రమే అధిష్ఠానంతో ఎందుకు ఘర్షణ పడాలని వ్యాఖ్యానించారు.ఎంపీగా ఒక స్థాయి ఉన్న అభ్యర్థి అయితే మంచిదనేది తన భావనని తెలిపారు. ఎంపీ అభ్యర్థిగా ఎవరిని ప్రకటించినా తనకు అభ్యంతరం లేదని ప్రకటించారు. ఒంగోలులో పాతిక వేల మందికి ఇళ్ల పట్టాలు ఇస్తానని చెప్పిన హామీని నిలబెట్టుకునే పని మీదే తాను దృష్టి కేంద్రీకరించినట్లు చెప్పారు.వైసీపీ ఆవిర్భావం నుంచి ప్రకాశం జిల్లాలో పార్టీపై బాలినేని పెత్తనం కొనసాగింది. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే దానిని భరించలేక ఎమ్మెల్యేలలో అసంతృప్తి ఎక్కువైంది.బాలినేనితో మిగిలిన వారు కలిసి రాకపోవడానికి అదే కారణమని చెబుతున్నారు. .జిల్లాకు చెందిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి పెత్తనంతో జిల్లాలో ఉన్న నేతలెవరు తమకు స్వతంత్రత లేదని భావించారు. మంత్రిగా ఉన్న సమయంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ పూర్తిగా మంత్రి బాలినేని చెప్పు చేతల్లో ఉండటం వల్ల తమకు గుర్తింపు, ప్రాధాన్యత లేకుండా పోయిందని ఎమ్మెల్యేలు భావించారు.జిల్లాకు చెందిన మరో మంత్రి ఆదిమూలపు సురేష్ జిల్లాలో మాట్లాడేందుకు సైతం సాహసించని పరిస్థితి ఉండేదని గుర్తు చేస్తున్నారు. ఇరువురు ఒకేచోట ఉండాల్సిన వచ్చినపుడు అయన మౌనంగా ఉండిపోతారని చెబుతున్నారు. జిల్లాలో అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఉన్న చోట కూడా, సదరు ఎమ్మెల్యేలు ఇతర సామాజిక వర్గానికి చెందిన వారైతే, ప్రభుత్వంలో పనుల కోసం వచ్చే వారు జిల్లా మంత్రి వద్దకే వెళ్లే వారు.ఇక కాంట్రాక్టులు, ఇతర పనుల కోసం అధికారులు ఎమ్మెల్యేల సిఫార్సులు పరిగణలోకి తీసుకునే వారు కాదని సిట్టింగ్ ఎమ్మెల్యేలు చెబుతున్నారు. పేరుకు మాత్రమే తాము ఎమ్మెల్యేలమనే భావన వారిలో బలంగా ఉంది.ప్రకాశం జిల్లా రాజకీయాల్లో ఆధిపత్య పోరు ఎప్పుడో తారాస్థాయికి చేరుకుంది. టిటిడి ఛైర్మన్‌గా పదవీ కాలం ముగిసిన సమయంలో జిల్లా రాజకీయాల్లో మళ్లీ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని వైవి సుబ్బారెడ్డి ప్రయత్నించారు. ఇందులో భాగంగా రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు దక్కించుకోవాలని ప్రయత్నించారు.అప్పట్లో సుబ్బారెడ్డి రాకను మంత్రి బాలినేని తీవ్రంగా వ్యతిరేకించారు. అవకాశం వస్తే మళ్లీ ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తానని ప్రకటించారు. ముఖ్యమంత్రికి సైతం తన మనసులో మాటను చెప్పానని వివరించారు. దీంతో బాలినేని వేగంగా పావులు కదిపారు. సుబ్బారెడ్డికి మంత్రి వర్గంలో చోటు దక్కకుండా చేశారని ప్రచారం జరిగింది. ఫలితంగానే ఇప్పుడు బాలినేని వెంట నడిచే వారు లేకుండా పోయారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి.గతంలో బాలినేని తీరుతో ఇబ్బందులు పడిన వారు, మంత్రి పదవిలో ఉండగా మిగిలిన వారితో వ్యవహరించిన తీరును గుర్తుంచుకుని అదను చూసి దెబ్బ కొట్టినట్టు ప్రచారం జరుగుతోంది. పార్టీలో తనకు ప్రాధాన్యత దక్కడం లేదంటూ బాలినేని పార్టీ మారుతారనే ప్రచారం కూడా జరిగింది. ముఖ్యమంత్రి స్వయంగా బుజ్జగించడంతో అయన ఆ ప్రయత్నాలు విరమించుకున్నారు

# అల్ఫోర్స్ ఇ-టెక్నో విద్యార్థులకు సిల్వర్ జోన్ స్మార్ట్ కిడ్ జి.కె ఒలంపియాడ్లో బంగారు పతకాలు

కరీంనగర్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03: విద్యార్థులకు సామాజిక అవగహన చాలా కీలకమని, వారికి పలు పోటీ పరీక్షలలో జయకేతనం ఎగురవేయడానికై ఎంతగానో దోహదపడుతుందని అగ్రగామిగా ఉండానిటానికై చేయూతనిస్తూందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో పాఠశాలకు చెందిన విద్యార్థులు సిల్వర్ జోన్ వారు నిర్వహించిన జి.కె. ఒలంపియాడ్లో అత్యుత్తమ ఫలితాలతోపాటు బంగారు పతకాలు సాధించిన సందర్భంగా ఏర్పాటుచేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జనరల్ నాలెడ్జ్ అనేక విషయాలను ఉన్నాయని ఆ విషయాల పట్ల పట్టు సాధిస్తే ఘనవిజయాలను నమోదు చేయవచ్చని అభిప్రాయపడుతు ప్రతి ఒక్కరు జికెలో తెలుపబడిన నిబంధ్దనలను పాటించి ముందంజలో ఉండడమే కాకుండా ఘనవిజయాల వైపు పయనించాలని వారు ఆకాక్షించారు.పాఠశాల స్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులను వివిధ స్థాయిలలో సంస్థల వారు నిర్వహిస్తున్న పలు పోటీ పరిక్షలకు ఎంపికచేయడం జరుగుతుందని అభిప్రాయపడుతు ప్రతిఒక్కరు అన్ని విధాలుగా అంశాలను సాధన చేసి పట్టు సాధించి ఆదర్శంగా ఉండాలని సూచించారు. ఈ క్రమంలో ప్రముఖ పోటీపరీక్షల సంస్థ అయిన సిల్వర్ జోన్ వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి జికె ఒలంపియాడ్లో పాఠశాలకు చెందిన పెరటి మయాంక్ రెడ్డి, 3 వ తరగతి, పి. ఇందు హాసిత, కె.హావిష్ రెడ్డి, 4వ తరగతి, మహ్మద్



జైన్ సిద్దిక్, 5వ తరగతి, జయంత్.వి., 7వ తరగతి మరియు జి.జోయల్ డెవిస్ 4వ తరగతి అత్యుత్తమ పోటీ ప్రదర్శనతో బంగారు పతకాలు గెల్చుకున్నారని రాష్ట్ర స్థాయిలో ఘనవిజయాలను సాధించడం చాలా హర్షించదగ్గ విషయమని చెప్పారు.విజేతలకు పుష్పగుచ్చాలతో పాటు అర్హత పత్రాలను అందజేసి భవిష్యత్తులో నిర్వహించబోయే మరిన్ని జాతీయ స్థాయి పరీక్షలలో విజయాలను నమోదు చేయాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# రాజకీయాల్లోకి దిగిన భట్టి సతీమణి

### ఖమ్మం లోక్‌సభ టిక్కెట్ కోసం భారీ ర్యాలీ
### ర్యాలీగా వచ్చి గాంధీభవన్‌లో దరఖాస్తు
### టిక్కెట్ ఎవరికిచ్చినా గెలుపుకోసం కృషి చేస్తా

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03: తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి నందిని ఖమ్మం పార్లమెంట్ సీట్ కోసం దరఖాస్తు సమర్పించారు. తన మద్దతుదారులతో కలిసి అట్టహాసంగా గాంధీ భవన్‌కు వచ్చి స్వయంగా దరఖాస్తు చేశారు. ఇప్పటికే అమె మద్దతుదారులు ఒకసారి దరఖాస్తు సమర్పించారు. శనివారం అమె స్వయంగా వచ్చి అప్లికేషన్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో అమె అనుచరులు బ్యాండ్ మేళా, టపాసుల మోతలతో గాంధీ భవన్ వద్ద హంగామా చేశారు. అంతకుముందు దాదాపు 500 కార్ల కాన్వాయ్ తో ఖమ్మం నుంచి అమె భారీ ర్యాలీగా తరలివచ్చారు. ఖమ్మం నగరంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన తర్వాత భారీ కాన్వాయ్ తో ర్యాలీగా హైదరాబాద్ వచ్చారు. ప్రత్యక్ష రాజకీయాలలో వస్తున్నానని, ఖమ్మం లోక్ సభ స్థానం నుంచి పోటీ చేయాలని భావిస్తున్నట్టు చెప్పారు. సోనియా, ప్రియాంక పోటీకి దిగినా.. లేక హైకమాండ్ ఎవరికి టికెట్ ఇచ్చినా కలిసి పని చేస్తామని తెలిపారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే తమందరి లక్ష్యమని చెప్పుకొచ్చారు. ఖమ్మం లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసేందుకు పలువురు నాయకులు ఆసక్తి చూపడంతో ఆసక్తి నెలకొంది. ఇటీవల మాజీ కేంద్రమంత్రి రేణుక చౌదరి ప్రెస్ మీట్ పెట్టి ఇక్కడి నుంచి సోనియా గాంధీ పోటీ చేస్తారని లేకుంటే, తానే బరిలో నిలుస్తానని స్పష్టం చేశారు. ఇదే సీటు కోసం కేంద్ర మాజీమంత్రి రేణుకాచౌదరి, మరో రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు ప్రసాదరెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్‌లు కూడా పోటీలో ఉన్నారనే చర్చ పార్టీ వర్గాల్లో జరుగుతోంది. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ తెలంగాణ నుంచి పోటీ చేస్తే.. ఖమ్మం లోక్‌సభ సెగ్మెంట్ నుంచి బరిలో ఉంటారనే వార్తలు కూడా వస్తున్నాయి. దీంతో ఇప్పుడు ఖమ్మం కాంగ్రెస్ పార్టీ హాట్‌సీటుగా మారిందనే చెప్పవచ్చు. తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. రాష్ట్రంలోని 19 పార్లమెంట్ స్థానాలున్నాయి. ఈ 17 స్థానాల్లో మెజారిటీ స్థానాలను దక్కించుకోవాలని కాంగ్రెస్ పార్టీ వ్యూహాలు రచిస్తుంది. ఈ మేరకు అయా పార్లమెంటరీ నియోజకవర్గాలకు ఇంచార్జీలుగా మంత్రులను ఆ పార్టీ నియమించింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఖమ్మంలో భారీ మెజార్టీ వచ్చింది. అన్ని నియోజకవర్గాల్లోనూ ప్రత్యర్థులకు అందనంత దూరంలో ఉ ండటంతో గెలుపు ఖాయమని భావిస్తున్నారు. దీంతో టిక్కెట్ కోసం పోటీ పడే వారి సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది.

నటించింది. నిహారిక 2016లో ఇండస్ట్రీకి అడుగుపెట్టింది. 'ఒక మనసు' సినిమాతో హీరోయిన్ గా మారింది నిహారిక. ఈ సినిమాలో నాగ శౌర్య హీరోగా నటించాడు. అయితే ఈ సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపోయింది. ఆతర్వాత ఒకటి రెండు సినిమాల్లో నటించింది. మెల్లగా సినిమాలకు దూరమైన ఈ చిన్నది యూట్యూబ్ వీడియోలు చేస్తూ బిజీ అయ్యింది. ఆ తర్వాత నిర్మాణరంగం వైపు అడుగులేసింది.ఇన్నాళ్లకు మళ్లీ నటనతో ఆకట్టుకోవడానికి రెడీ అవుతుంది నిహారిక.తమిళంలో నిహారిక కొత్త సినిమా రెడీ అవుతోంది. ఈ చిత్రానికి 'మద్రాస్కరణ్' అనే టైటిల్ ను ఖరారు చేశారు. మలయాళ నటుడు షేన్ నిగమ్‌తో కలిసి నిహారిక స్క్రీన్‌ను పంచుకుంటుంది. షేన్‌కి ఇదే తొలి తమిళ సినిమా. నిహారికకు ఇది రెండో తమిళ చిత్రం. గతంలో నిహారిక




'ఒరు నల్ల ఐల్ పాతు సోల్రన్' అనే తమిళ సినిమాలో నటించింది. తాజాగా ఈ సినిమా నుంచి నిహారిక పోస్టర్ ను రిలీజ్ చేశారు.

# ఆడియన్స్ విష్ కాదు నాగార్జున డ్రీం అది..!



మహేష్ రాజమౌళి కాంబినేషన్ లో వస్తున్న మెగా మూవీలో మరో హీరో నటిస్తున్నాడని వార్తలు వచ్చాయి. మహేష్ 29వ సినిమాలో నటించే ఆ స్టార్ కింగ్ నాగార్జున అని తెలుస్తుంది. నిజంగానే నాగార్జున మహేష్ జక్కన్న సినిమాలో ఉంటాడా లేదా అన్నది తెలియదు కానీ అది కేవలం ఆడియన్స్ విష్ అని విని ఊరుకోలేం. కచ్చితంగా ఇది నాగార్జున డ్రీం కూడా అవుతుంది. ఎందుకంటే రాజమౌళి సినిమా తీసేది తెలుగులోనే అయినా దాని ప్రభావం వరల్డ్ వైడ్ ఉంటుంది అర్.అర్.అర్ తోనే ఇంటర్నేషనల్ లెవెల్ లో చర్చ కొనసాగించేలా చేసిన రాజమౌళి. మహేష్ తో చేస్తున్న సినిమా గురించి భారీ ప్లానింగ్‌తోఉన్నాడు. అలాంటి సినిమాలో ఛాన్స్ వస్తే ఎవరైనా వదులుకుంటారా. రాజమౌళి సినిమా ఛాన్స్ అంటే మరో మాట మాట్లాడకుండా ఓకే అనేస్తారు స్టార్స్. రాజమౌళి సినిమాలో చిన్న పాత్రకు కూడావెయిట్ ఉంటుంది.స్టార్స్‌వారి క్రేజ్ కి తగినట్టుగా సినిమాల్లో వారి పాత్రలను డిజైన్ చేస్తాడు జక్కన్న. అర్.అర్.అర్ సినిమాలో అజయ్ దేవగన్ పాత్ర చిన్నదే అయినా ఆ రోల్ కు ఆయన నిండుతనం తీసుకొచ్చారు. అయితే మహేష్ సినిమాలో నాగార్జున ఉన్నా కింగ్ క్రేజ్ కి తగిన పాత్రనే ఇచ్చేస్తాడని చెప్పొచ్చు. సో ఎస్.ఎస్.ఎం.బి 29 సినిమాలో నాగార్జున అన్నది గాలి వార్తే అయినా ఇది నాగార్జున డ్రీం కూడా అయ్యే ఛాన్స్ ఉంది. మహేష్ అంటే కూడా నాగార్జునకు ప్రత్యేకమైన అభిమానం ఉంది. అందుకే మహేష్ తో స్క్రీన్ షేర్ చేసేందుకు నాగార్జున అసలు వెనకడుగు వేయడు. మరి సోషల్ మీడియాలో హడావిడి చేస్తున్న ఈ కాంబోని నిజం చేస్తే మాత్రం మహేష్ సినిమా నెక్స్ట్ లెవెల్ క్రేజ్ తెచ్చుకుంటుందని చెప్పొచ్చు. ఫారెస్ట్ అడ్వెంచర్ బ్యాక్ డ్రాప్ తో తెరకెక్కుతున్న మహేష్ రాజమౌళి మూవీ సినిమా లో హాలీవుడ్ టెక్నిషియన్స్ ని తీసుకుంటున్నారని తెలుస్తుంది. ఈ సినిమా త్వరలో సెట్స్ మీదకు వెళ్తుండగా 2026 లో రిలీజ్ ఉంటుందని టాక్. మహేష్ కూడా ఈ సినిమా కోసం సూపర్ ఎగ్జైటెడ్ గా ఉండగా రాజమౌళి పర్ఫెక్ట్ షెడ్యూల్ తో సినిమాను తెరకెక్కించాలని ప్లాన్ చేస్తున్నారు. మహేష్ 29 వ సినిమా పాన్ వరల్డ్ సినిమాగా రాబోతుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ సినిమాలో కాస్టింగ్ ఏంటన్నది తెలుసుకోవాలని ఆడియన్స్ కూడా ఆసక్తిగా ఉన్నారు.

# కన్నప్ప కూడా టార్గెట్ ఫిక్స్ చేసుకున్నాడు!




మంచు విష్ణు టైటిల్ రోల్ లో నటిస్తున్న తాజా చిత్రం 'కన్నప్ప'. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా సాగుతోంది. మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన ఈ సినిమాని అత్యంత భారీ బడ్జెట్ తో గ్రాండ్ స్కేల్ లో తెరకెక్కిస్తున్నారు. దేశ వ్యాప్తంగా సూపర్ హిట్ అయిన 'మహా భారతం' సీరియల్‌ను తీసిన ముఖేష్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. మలయాళ స్టార్ మోహన్ లాల్, కన్నడ స్టార్ శివ రాజ్ కుమార్ ఇందులో ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. అంతేకాదు పాన్ ఇండియా హీరో ప్రభాస్ సైతం శివుడిగా కనిపించబోతున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జెట్ స్పీడ్ లో సాగుతోంది. ఇటీవల న్యూజిలాండ్‌లో లాంగ్ షెడ్యూల్ పూర్తి చేసుకున్న చిత్ర బృందం ఇండియాకు తిరిగొచ్చింది. తాజా సమాచారం ప్రకారం ఈ నెల రెండోవారంలో మొదలయ్యే తాజా షెడ్యూల్‌లో ప్రభాస్ జాయిన్ కాబోతున్నట్లు తెలిసింది. కన్నప్ప కోసం ఇప్పటికే ప్రభాస్ డేట్స్ కూడా ఇచ్చారని అంటున్నారు. ఇదిలా ఉంటే ఈ సినిమా రిలీజ్ పై ఆసక్తికర వార్తలు ఫిల్మ్ సర్కిల్స్ లో చక్కర్లు కొడుతున్నాయి. కన్నప్ప సినిమాను ఈ ఏడాది దసరా సీజన్‌లో రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారని సమాచారం. మంచు విష్ణు రిలీజ్ కు ముందు సినిమాని భారీ ఎత్తున తన ప్రమోట్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. దసరా టైమ్ లో పాన్ ఇండియా రేంజ్ కు తగ్గట్టుగా ఐదు భాషల్లో అక్కడి లోకల్ స్టార్స్ తో ప్రమోషన్స్ చేసి సినిమాను విడుదల చేయాలని అనుకుంటున్నారట. దసరా టైంలో 'కన్నప్ప' లాంటి డివోషనల్ మూవీ రిలీజ్ అయితే ఆడియన్స్ మరింత ఆదరణ చూపించే అవకాశం ఉంది. ఈ సంక్రాంతి పండుగ సీజన్లో 'హనుమాన్' ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేసిందో తెలిసిందే. సో దసరా టైంకి కన్నప్ప ని రిలీజ్ చేస్తే కచ్చితంగా సినిమాకి భారీ స్థాయిలో కలెక్షన్స్ వచ్చే అవకాశం ఉంది. కానీ ట్విస్ట్ ఏంటంటే.. ఆ సమయంలో రామ్ చరణ్ గేమ్ ఛేంజర్, ఎన్టీఆర్ దేవర లాంటి సినిమాలను రిలీజ్ చేయాలని అనుకుంటున్నారు. అదే జరిగితే ఈ సినిమాల మధ్య గట్టి పోటీ నెలకొనే అవకాశం ఉంది. ఒకవేళ దసరాకి ఆ సినిమాలు రాకపోతే 'కన్నప్ప' కి మరింత ప్లస్ అయ్యే అవకాశం ఉంది. త్వరలోనే రిలీజ్ డేట్ పై మేకర్స్ నుంచి అఫీషియల్ అనౌన్స్మెంట్ వచ్చే అవకాశం ఉంది.





లేడీ సూపర్ స్టార్ నయనతార సినిమా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనదు అన్న సంగతి తెలిసిందే. ఎంత పెద్ద సినిమా అయినా..ఎంత పెద్ద స్టార్ అయినా సరే ఆ సినిమా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనదు. ఓ సినిమాకి సైన్ చేసే ముందు టెర్మ్స్ అండ్ కండీషన్స్ లో ఈ పాయింట్ కచ్చితంగా ఉంటుంది. అందుకు ఒకే అయి తేనే నిర్మాతలతో అగ్రిమెంట్ చేసుకుంటుంది. లేదంటే ఎన్ని కోట్లు పారితోషికం ఇస్తానన్నా అసినిమా ని వదులుకుంటుంది తప్ప! సైన్ చేయడం అన్నది అసాధ్యం. అయితే నయనతార భర్త విగ్నేష్ శివన్ తో కలిసి వ్యాపార రంగంలోకి దిగిన సంగతి తెలిసిందే. అది సొంత వ్యాపారం కావడంతో తమ ఉత్పత్తుల కోసం తానే స్వయంగా రంగంలోకి దిగి ప్రచారం మొదలు పెట్టింది. ఈ రకమైన ప్రచారంలోకి ఈ మధ్యనే దిగింది. ఈ విషయంలో నయన్ పై కొంత వ్యతిరేకత కూడా వ్యక్తమైం ది. సొంత వ్యాపారం కాబట్టి తనకు తానుగా ప్రచారం చేసుకుంటుంది. అదే ఓ సినిమాకి పారితోషికం తీసుకుంటుంది గానీ ఆ సినిమా ప్రచారానికి మాత్రం రాదు .ఇదేం న్యాయం అంటూ కోలీవుడ్ లో కాస్త అసహనం కూడా వ్యక్తమైంది. అయినా వాటిని నయనతార పట్టిం చుకోలేదనుకోండి. అయితే తాజాగా నయనతార లో ఈ మార్పు చూసి అంతా షాక్ అవుతున్నారు. ఎందుకం టే ఓ సినిమా గురించి తొలిసారి సోషల్ మీడియాలో స్పందించడం కావడంతోనే అంతా అశ్చర్యపో తున్నారు. ప్రస్తుతం నయనతార టెస్ట్ అనే సినిమాలో నటిస్తోంది. స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ లో ఈ చిత్రాన్ని శశికాంత్ తెరక్కిస్తు న్నాడు. వైనాట్ స్టూడియోస్ పతాకంపై చక్రవర్తి రామచంద్ర..శశికాంత్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ పూర్తయిన సందర్భంగా సోషల్ మీడియా వేదకిగా నయనతార ఓ వీడియోని షేర్ చేసింది. 'జీవితాన్ని ఆడించే టెస్ట్ ఆట ముగిసింది. ఈ వేసవికి థియేటర్లో కలుద్దాం' అంటూ వ్యాఖ్యల్ని జోడిం చింది. ఇంతవరకూ ఓ సినిమా గురించి అమె స్టార్ అయిన తర్వాత..ప్రచారానికి పుల్ స్టాప్ పెట్టేసిన తర్వాత ఏ సినిమా విషయంలో ఇలా స్పందించలేదు. తొలిసారి ఓ సినిమా షూటింగ్ అప్ డేట్ ఇవ్వడం... రిలీజ్ ఎప్పుడు అవుతుందో అమె నోటితో చెప్పడం ఇదే. ఇప్పటివరకూ చాలా పెద్ద సినిమాల్లో నటిం చింది గానీ ఏ సినిమాకి ఇలాంటి వ్యాఖ్యలు జోడించలేదు. దీంతో నయనతార ఈ కొత్త మార్పు ఏంటి? అంటూ అంతా అశ్చర్యపోతున్నారు. ఈ ప్రచారం ఈ సినిమాకేనా? ఇకపై అన్ని సినిమాలకు ఉంటుందా? అంటూ నయనతారని అడుగుతున్నారు.

# టాప్ యాంగిల్ లో సూపర్ హాట్ సెల్ఫీ!





హాట్ కంటెంట్ తో పూనమ్ బజ్వా ఫోజులు యూత్ లోకి ఎప్పటికప్పుడు చర్చనీయాంశమే. అమ్మడి ఫోటోలు నెట్టింట వాయు వేగంతో దూసుకుపోతాయి. అలాంటి కంటెంట్ పైనే ఫోకస్ చేస్తుంది. చబ్బీ లుక్ నుంచి స్లిమ్ లో కి ట్రాన్సపర్మేషన్ అనంతరం సొగసరి మరింత వేగం పెంచింది. స్కిన్ షో సహా ఎక్కడ ఫోకస్ చేస్తే నెట్టింట మైలేజ్ దక్కుతుందో పక్కాగా తెలిసిన బ్యూటీ. సరిగ్గా అలాంటి కంటెంట్ తోనే విరుచుకుపడుతుంది. తాజాగా బ్యూటీ ఇన్ స్టా వేదికగా మరోసారి చెలరేగింది. టాప్ యాంగిల్ లో అందాలన్నింటిని కవర్ చేస్తూ ఓ సెల్ఫీ నెట్టింట వదిలింది. ఆ సెల్ఫీలో అమ్మడు హాట్ పంచ్ కి ఎవరైనా కింద పడాల్సిందే. ఆ రేంజ్ సెల్ఫిని వదిలింది. అంతెత్తు లేచిన చేయి..చేతిలో ఫోన్ పట్టుకుని అమ్మడు ఇదిగా ఇలా టాప్ నుంచి క్లిక్ మనిపించింది. అంతే పూనమ్ లో దాగిన అందాలన్ని ఒక్కసారిగా ఓపెన్ అయిపోయాయి. టాప్ యాంగిల్ లో క్లీవేజ్ పర్ఫెక్ట్ గా ప్రొజక్ట్ అవుతుంది. బ్లూ టాప్.. వెరీ షార్ట్ స్కర్ట్ లో అమ్మడు అందాల హీట్ టెంపరేచర్ మాములుగా లేదు. ఇందులో అమ్మడు మ్యాకప్ లెస్ లో కనిపిస్తుంది. ఎండ తీవ్రతతోనే షైన్ అవుతుంది. వేడిని తట్టుకునేలా కళ్లకు కూలింగ్ గ్లాసెస్ ధరించింది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైలర్ గా మారింది. పూనమ్ అందాల్ని వర్ణించని వారంటూ ఎవ్వరూ లేరు. అమ్మడి ఘాటు ఫోజుపై అంతే ఘాటుగా కామెంట్లు పడుతున్నాయి. ప్రస్తుతానికి పూనమ్ కి టాలీవుడ్ లో ఛాన్సుల్లేవ్. అమధ్య మలయాళంలో ఓ చిత్రంలో నటించింది. కానీ అక్కడా కొనసాగుతున్నట్లు లేదు. కానీ పూనమ్ సమకాలీకులు కొంతమంది బుల్లి తెరపై బిజీ అవుతు న్నారు. కానీ ఈ భామ మాత్రం అటువైపు చూసింది లేదు. ఓటీటీ సిరీస్ లతో అయినా బిజీ అవుతుందేమో చూడాలి.



## కేటీఆర్ స్థానాన్ని భర్తీ చేస్తున్న..

# శ్రీధర్ బాబు



హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03: కాంగ్రెస్ అధికారంలోకి వస్తే హైదరాబాద్ అల్లకల్లోలం అవుతుంది. పరిశ్రమలు రావు. ఐటీ కంపెనీలు బెంగళూరు తరలిపోతాయి. అల్లర్లు, గొడవలు పెరుగతాయి.. బీఆర్ఎస్ ఉంటేనే ఉద్యోగులకు, సెటిలర్లకు రక్ష.. ఇదీ ఎన్నికల సమయంలో అప్పటి ముఖ్యమైన మంత్రి, ఐటీ శాఖ మాత్యులుగా ఉన్న కల్వకుంట్ల తారకరామారావు చేసిన ప్రచారం. ఐటీకి తానే ఓ బ్రాండ్ అంబాసిడర్ అన్నట్లుగా ప్రచారం చేసుకున్న కేటీఆర్‌ను అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే ఐటీ ఉద్యోగులు మర్చిపోయేలా చేశారు.. ప్రస్తుత ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు. డిసెంబర్ 7న మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వారిలో ఉన్నత విద్యావంతుడు అయిన శ్రీధర్‌బాబుకు సీఎం రేవంత్‌రెడ్డి కీలకమైన ఐటీ, పరిశ్రమల శాఖను కేటాయించారు. గతంలో రెండుపర్యాయాలు మంత్రిగా పనిచేసిన శ్రీధర్‌బాబు.. వివాద రహితుడు. సాఫ్ట్‌గా పనిచేసుకోపోతారన్న గుర్తింపు ఉంది. ఈ నేపథ్యంలో కొత్త ప్రభుత్వం కొలువు దీరిన నెల రోజులకే దావోస్‌లో నిర్వహించిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సుకు వెళ్లిన సీఎం రేవంత్ తన వెంట ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతోపాటు అధికారులను తీసుకువెళ్లారు. అక్కడ పది రోజులపాటు ఉన్న సీఎం, మంత్రి.. దాదాపు 60కిపైగా కంపెనీల ప్రతినిధులను కలిశారు. తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించారు. కొన్ని కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నారు.తెలంగాణ ఐటీ మంత్రి అంటే కేటీఆర్ అన్న గుర్తింపును రీప్లేస్ చేసేలా దావోస్ వెళ్లిన సీఎం రేవంత్, ఐటీ మంత్రి శ్రీధర్‌బాబుపై బీఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో ట్రోల్స్ చేశారు. కానీ వాటిని సీఎం, మంత్రి పెద్దగా పట్టించుకోలేదు. తాము వచ్చిన పనిపైనే దృష్టిపెట్టారు. ఈ క్రమంలో రాష్ట్రానికి రికార్డు స్థాయిలో పెట్టుబడులు తెచ్చే ఒప్పందాలు చేసుకున్నారు. 2024లో రూ.40 వేల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయి. ఇక ఐటీ శాఖ మంత్రిగా దాదాపు పదేళ్లు ఉన్న కేటీఆర్, ఐటీకి తానే బ్రాండ్ అంబాసిడర్ అని చెప్పుకునే తారక రామారావును మించి పెట్టుబడులు తెచ్చారు. ఐటీ శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్ గరిష్టంగా 2023లో 20 వేల కోట్ల పెట్టుబడులకు మాత్రమే ఒప్పందాలు చేసుకున్నారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నెల రోజులకే శ్రీధర్‌బాబు తెలంగాణకు రూ.40 వేల కోట్ల పెట్టుబడులను తీసుకురాగలిగారు. జెడ్డాలో జరిగిన పలు సమావేశాల్లో ఒక దిగ్గజ ఫుడ్ కంపెనీతో కూడా సంప్రదింపులు జరిపారు. తెలంగాణలో భారీస్థాయిలో రెస్టారెంట్లు ఏర్పాటు చేసేందుకు సదరు కంపెనీ సుముఖత వ్యక్తం చేసింది.తెలంగాణలో పారిశ్రామిక రంగం అభివృద్ధిపై దావోస్ పర్యటనకు ముందే.. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు సీఐఐ ప్రతినిధులతో చర్చలు జరిపారు. తెలంగాణలో పారిశ్రామిక విస్తరణకు ఉన్న అవకాశాలు, పెట్టుబడులకు ఇవ్వాల్సిన రాయితీలు, వ్యాపార సంస్థలు ప్రభుత్వం నుంచి కోరుకుంటున్న సహకారం గురించి తెలుసుకున్నారు. ఈసమావేశం దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సుకు ఎంతగానో దోహదం చేసింది. ఎనర్జీ, ఐటీ, ఏరోస్పేస్, డిఫెన్స్ తదితర రంగాలకు సంబంధించిన పెట్టుబడులను తీసుకురావడంలో కీలకంగా మారాయి.ఇక, శ్రీధర్‌బాబు పెట్టుబడులను ఆకర్షించడానికి మరో కీలక నిర్ణయం ప్రకటించారు. తెలంగాణలో ఇండస్ట్రీయల్ ఫ్రెండ్లీ ప్రభుత్వం వచ్చిందని, పరిశ్రమల అనుమతి, రాయితీల విషయంలో ఉదారంగా ఉంటుందని ప్రకటించారు. ఇది పెట్టుబడిదారులను ఆకర్షించింది. ఈఏడాది వచ్చిన పెట్టుబడులతో దాదాపు 5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా వేస్తున్నారు.వచ్చే ఐదేళ్లలో ఇదే తరహాలో తెలంగాణ పెట్టుబడులను ఆకర్షించడంతోపాటు పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం సహకారం అందిస్తే.. నిరుద్యోగం తగ్గుముఖం పట్టడంతోపాటు కేటీఆర్ బ్రాండ్ చెరిగిపోవడం ఖాయమంటున్నారు వ్యాపార నిపుణులు. ఐటీ మంత్రిగా రెండు నెలల్లోనే రూ.40 కోట్ల పెట్టుబడులు తీసుకురావడంపై సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు నిరుద్యోగుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి.

# ఇంకా పూర్తికాని మేడారం పనులు



వరంగల్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03: మేడారం సమ్మక్క – సారలమ్మ జాతర సమీపిస్తోంది. మరో 20 రోజులే గడువు ఉంది. దీంతో అధికారులు నిత్యం ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. దాదాపు మూడు నెలలుగా పనులు జరుగుతూనే ఉన్నా.. ఇంకా అనేక సమస్యలు కనిపిస్తున్నాయి. సౌకర్యాలుకానరావడం లేదు.మరోపక్షం రోజుల్లో పనులు పూర్తి చేయకపోతే తిప్పలు తప్పవంటున్నారు భక్తులు.

**ప్రధాన సమస్యలివీ..:** మూడు నెలలుగా పనులు చేస్తున్నా.. ఇప్పటికీ మేడారంలో కనిపిస్తున్న ప్రధాన సమస్యలు ఇలా ఉన్నాయి. భక్తులు విడిది చేసే ప్రాంతాల్లో ఇంకా వీధి దీపాలు ఏర్పాటు చేయలేదు. భక్తుల స్నానాలకు జంపన్న వాగులోకి ఇప్పటికీ శుభ్రమైన నీరు విడుదల చేయలేదు. ట్రాఫిక్ నిర్వహణ సక్రమంగా జరుగడం లేదు. జాతర ప్రారంభం కాకముందే వాహనాలు రోడ్లపై నిలిచిపోతున్నాయి. జాతరలో తల్లులకు బలి ఇచ్చే జంతువుల వ్యర్థాలను ఇష్టానుసారంగా పడేస్తున్నారు. వాటిని శుభ్రం చేయడం లేదు. వృద్ధులు, చిన్న పిల్లలు, వీఐపీల దర్శనాలకు ఏర్పాట్లు చేయలేదు.

**ట్రాఫిక్ ప్రధాన సమస్య..:** ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా గుర్తింపు పొందిన మేడారం మహాజతర సమీపిస్తోంది. జాతరకు రాష్ట్రంతోపాటు పొరుగు రాష్ట్రాల నుంచి కూడా భారీగా భక్తులు తరలివస్తున్నారు. ఇప్పటికే తల్లులను దాదాపు 25 లక్షల మంది దర్శించున్నారు. అయితే జాతరకు వచ్చే భక్తులకు ట్రాఫిక్ సమస్య ఇబ్బందిగా మారింది. వాహనాలు తరచూ నిలిచిపోతున్నాయి. జాతరకు ముందే ఇలా ఉంటే జాతర నాటికి పరిస్థితి ఎలా ఉంటుందో అని భక్తులు ఆందోళన చెందుతున్నారు.

**టోల్‌గేట్ కష్టాలు..:** హైదరాబాద్ నుంచి వచ్చేవారిని టోల్‌గేట్ కష్టాలు వెంటాడుతున్నాయి. వారు నాలుగు టోల్‌గేట్లు దాటాల్సి వస్తోంది. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. మరోవైపు టోల్ భారం రూ.550 వరకు పడుతుంది. యాదాద్రి జిల్లా గూడూరు, జనదామ జిల్లా కోమల్ల, హనుమకొండ జిల్లా కోమటిపల్లి, ములుగు జిల్లా జవహర్‌నగర్ వద్ద టోల్ ప్లాజాలు ఉన్నాయి. వాహనాలు స్థాయిని బట్టి రూ.200 వరకు టోల్ చార్జీలు వసూలు చేస్తున్నారు. మరోవైపు ఏటూరు నాగారం, తాడ్వాయిలో ఏటూరు నాగారం వద్ద అటవీశాక చెక్‌పోస్టులు ఏరాపటు చేసింది. పర్యావరణ పరిరక్షణ చార్జీల పేరుతో వీళ్లు రూ.200 నుంచి రూ.500 వరకు వసూలు చేస్తున్నారు. ఇక మేడారంలో పంచయతీ సిబ్బంది, పార్కింగ్ సిబ్బంది కూడా అదనంగా రుసుము వసూలు చేస్తున్నారు

# పదేళ్ల తరవాత అద్వానీకి గుర్తింపు



**భారతరత్న ప్రకటనపై కాంగ్రెస్ నేత ఆల్కా లాంబా**

న్యూఢిల్లీ, :బీజేపీ అగ్రనేత, దేశ మాజీ ఉప ప్రధాని ఎల్‌కే అద్వానీకి భారతరత్న ఇవ్వనున్నట్లు ప్రధాని మోదీ ప్రకటిండంపై కాంగ్రెస్ ప్పందించింది.. దీనిపై మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా స్పందించారు. ఎల్‌కే అద్వానీకి అభినందనలు తెలిపిన అమె, త్వరలోనే ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌కు కూడా భారతరత్న ఇస్తారేమోనన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ రాజకీయ లబ్ది కోసం ప్రతిదీ చేస్తారని ఎద్దేవా చేశారు. చాలా కాలానికి ఎల్‌కే అద్వానీకి ప్రభుత్వ గౌరవం దక్కిందని, అయితే పదేళ్లలో అసలు గౌరవం దక్కలేదని కాంగ్రెస్ నేత ఉదిత్ రాత్ అన్నారు. ప్రతి కార్యక్రమంలో ప్రధాని మోదీ అయనను విస్మరిస్తూనే ఉన్నారన్నారు. అయనను కనీసం రాష్ట్రపతిగా కూడా చేయలేదన్నారు. ఏదైతేనేం చివరికి భారతరత్నతో సత్కరించడం సంతోషమన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం పదేళ్ల పదవీకాలంలో ఇప్పటివరకు 7 మంది వ్యక్తులకు వారి విశిష్ట సేవలకు భారతరత్న అవార్డును ప్రదానం చేసింది. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయితో ప్రారంభించారు. బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్‌కు దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న ప్రదానం చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. ప్రముఖ భారతీయ జనతా పార్టీ నాయకుడు, దేశ మాజీ ఉప ప్రధాని లాల్ కృష్ణ అద్వానీకి భారతరత్నను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వయంగా ప్రకటించారు. మోడీ ప్రభుత్వంచే భారతరత్న అవార్డు పొందిన ఏడుగురు వ్యక్తులలో ముగ్గురు భారతీయ జనతా పార్టీ, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌తో సంబంధం కలిగి ఉన్నారు. వారిలో అటల్ బిహారీ వాజ్‌పేయి, నానాజీ దేశ్‌ముఖ్, లాల్ కృష్ణ అద్వానీలు ఉన్నారు. అదే సమయంలో, దేశ మాజీ రాష్ట్రపతి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రణబ్ ముఖర్జీకి కూడా ఈ గౌరవం లభించింది. సోషలిస్టు నేతగా పనిచేసిన కర్పూరీ ఠాకూర్‌కు కేంద్ర ప్రభుత్వం ఇటీవల భారతరత్న ప్రకటించింది. ప్రణబ్ ముఖర్జీకి కూడా భారతరత్నను ఇచ్చారు. ఇది కాకుండా, సంగీత రంగంలో చేసిన కృషికి గాను నరేంద్ర మోదీ ప్రభుత్వం భూపేన్ హజారికాకు భారతరత్న ఇచ్చింది. అదే సమయంలో, పండిట్ మదన్ మోహన్ మాలవ్య స్వాతంత్ర్య ఉద్యమంలో సాటిలేని కృషి చేశారు. అంతేకాదు బనారస్ హిందూ విశ్వవిద్యాలయం స్థాపనలో ప్రధాన పాత్ర పోషించారు. అయనకు కూడా ఈ గౌరవం దక్కింది. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఈ గౌరవాన్ని అందించిన ఏడుగురిలో నలుగురికి మరణానంతరం ఇచ్చారు.

## ప్రభుత్వ సలహాదారుగా షబ్బీర్ బాధ్యతలు

**అభినందించిన మంత్రులు జూపల్లి, పొంగులేటి**

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03: రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడిగా నియమితులైన మహమ్మద్ అలీ షబ్బీర్ శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. బీఆర్ అంబేద్కర్ సచివాలయంలోని కార్యాలయంలో ప్రార్ధనల అనంతరం పదవీ బాధ్యతలు చేపట్టారు.రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ సలహాదారుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన షబ్బీర్‌ను రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖా మంత్రి జూపల్లి కృష్ణ రావు, బీసీ కమిషన్ చైర్మన్ కఅష్ణ మోహన్ రావు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. షబ్బీర్‌ను కలిసిన వారిలో న్యూ ఢిల్లీలో ప్రభుత్వ సలహాదారు మల్లు రవి, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఉమర్ జలీల్, గురుకుల విద్యా సంస్థల కార్యదర్శి నవీన్ నికోలస్, పలువురు ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ విఫలం



***గ్రూప్–1 నోటిఫికేషన్‌పై పెదవి విప్పని సిఎం రేవంత్***
***మేనిఫెస్టో హామీ ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలి***
***కరీంనగర్ ఎంపి బండి సంజయ్ డిమాండ్***

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసమే మోసపూరిత హామీలు ఇచ్చిందని, మేనిఫెస్టోను పట్టించుకోవడం లేదని బీజేపీ ఎంపీ బండి సంజయ్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల మేనిఫెస్టో భగవద్గీత, ఖురాన్, బైబిల్ వంటిదని రేవంత్ రెడ్డి అన్నారని.. ప్రతి హామీని అమలు చేస్తామని వందల సార్లు చెప్పి ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చారని చెప్పారు. కానీ సీఎం అయ్యాక రేవంత్ రెడ్డి మాట తప్పుతున్నారని.. అందుకు సాక్ష్యం మీ మేనిఫెస్టోనే అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రకారం.. అధికారంలోకి రాగానే 2024 ఫిబ్రవరి 1వ తేదీన గ్రూప్ –1 నియామకాలను చేపట్టాల్సి ఉంది. అందులో డిప్యూటీ కలెక్టర్, డీఎస్పీ, కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్లు మొదలుకుని 24 రకాల పోస్టులను భర్తీ చేస్తామని మేనిఫెస్టోలో కాంగ్రెస్ పేర్కొందని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అన్నారు. ఫిబ్రవరి 2 గడిచినా కానీ ఇప్పటి వరకు జాబ్ నోటిఫికేషన్ల ఊసే లేదని.. కనీసం నోటిఫికేషన్ కు సంబంధించి ప్రకటన కూడా లేదన్నారు. మీరు పవిత్రంగా భావించే భగవద్గీత, ఖురాన్, బైబిల్ వంటి మేనిఫెస్టోను మీరే అమలు చేయకుంటే ఎట్లా అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. పవిత్ర గ్రంథమంటే మీకు అంత చులకనా? ఎలక్షన్ వరకే మేనిఫెస్టో మీకు పవిత్ర గ్రంథమా? తరువాత మీకు అది చిత్తు కాగితమా? అంటూ మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల మంది నిరుద్యోగులు పదేళ్లుగా ఉద్యోగాల్లేక అల్లాడుతున్నరని కాంగ్రెస్ నేతలే పలుమార్లు ప్రస్తావించారు. అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ సర్కార్ నిరుద్యోగులను పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని.. వెంటనే గ్రూప్–1 నియామకాలకు నోటిఫకేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టో లోనే ఏప్రిల్ 1 నాటికి గ్రూప్ –2 నోటిఫికేషన్ ను విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికలు ఉన్నాయి కనుక ఎప్పుడైనా ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశముంది. మార్చి, ఏప్రిల్ లో ఎన్నికలుండే అవకాశముందని... గ్రూప్ –1 తోపాటు గ్రూప్ –2 నోటిఫికేషన్ విడుదల చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని బండి సంజయ్ సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు.వంద రోజుల్లో 6 గ్యారంటీ హామీలను అమలు చేస్తామన్నారు. ఇప్పటికే అధికారంలోకి వచ్చి రెండు నెలలు పూర్తయ్యింది. ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడైనా వచ్చే అవకాశముంది. 6 గ్యారంటీ హామీలను అమలు చేయని కాంగ్రెస్ కు ఎందుకు ఓటేయాలి? అని బండి సంజయ్ ప్రశ్నించారు. ఏప్రిల్ వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉండే అవకాశముంది. కనుక కాంగ్రెస్ 6 గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని.. అందుకు సంబంధించి నిధులను పూర్తిగా సమీకరించుకోవాలని సూచించారు. యాసంగి సీజన్ మొదలై రెండు నెలలైనా.. రైతు బంధు వేయలేదని, ఎకరాకు 15 వేల రూపాయలు కూడా ఇవ్వలేదన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం చాలా మంచి స్కీం, కానీ ఆ పథకం అమలుతో ఆటో డ్రైవర్లు గిరాకీ లేక అల్లాడుతున్నారని.. కొందరు ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారని బండి సంజయ్ పేర్కొన్నారు. గిరాకీ లేక ఇల్లు గడవక ఉన్న ఆటోను ఓ ఆటో డ్రైవర్ ప్రగతి భవన్ వద్ద ఆటోను తగలబెట్టడం బాధాకరం అన్నారు. ఆటో డ్రైవర్ల ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకుని వారిని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తక్షణమే ఆటో డ్రైవర్లకు ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలను చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. దేశానికి, ప్రజలకు గ్యారంటీ మోదీ మాత్రమేనని.. ఇచ్చిన మాట ప్రకారం 370 ఆర్టికల్ రద్దు చేశారని గుర్తుచేశారు. పేదలకు ఇల్లు కట్టించారు. 80 కోట్ల మందికి ఉచిత బియ్యం అందించారు. రామ మందిరం నిర్మించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పరిస్థితి దినదిన గండంలా ఉందని, ఎప్పుడు ఏమవుతుందో అర్థం కాని స్థితిలో కాంగ్రెస్ నేతలు ఉన్నారంటూ బండి సంచలన వ్యాఖ్యలు చేశారు.

# గ్యాస్ పథకం ప్రారంభానికి ప్రియాంకను ఎలా ఆహ్వానిస్తారు

**ఇంద్రవెల్లి సభతో ఎంత ఖర్చు పెట్టారో చెప్పాల్సిందే**
**ఛార్టెడ్ ఫ్లైట్లలతో తిరుగుతూ ప్రజాధనం వృదా చేస్తున్న సిఎం**
**పూలే విగ్రహం కోసం 12న ఇందిరాపార్క్ వద్ద ధర్నా**
**మిడియా సమావేశంలో ఎమ్మెల్సీ కవిత వెల్లడి**

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03: రూ.500లకే గ్యాస్ పథకం ప్రారంభానికి కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ప్రియాంకాగాంధీని ఆహ్వానించడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అభ్యంతరం వ్యక్తంచేశారు. ప్రభుత్వ కార్యక్రమానికి ప్రియాంకా గాంధీని ఏ హోదాలో ఆహ్వానిస్తారని అమె ప్రశ్నించారు. శనివారం కవిత మిడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలకు పార్టీ నేతలను ఆహ్వానిస్తే నల్ల బెలూన్లు ఎగరేస్తామని స్పష్టం చేశారు. ఇంద్రవెల్లిలో జరిగిన సభలో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు అర్థరహితం అని ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యానించారు. అమర వీరులకు కూడా కాంగ్రెస్ పార్టీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇంద్రవెల్లిలో ఉదయం ప్రభుత్వ కార్యక్రమం జరిగితే సాయంత్రం పార్టీ సభ నిర్వహించారని పేర్కొన్నారు. ఇదంతా ప్రజాధనం దుర్వినియోగం కాదా అని ప్రశ్నించారు. శుక్రవారం ఇంద్రవెల్లిలో జరిగిన సభ ఖర్చెంత అని నిలదీశారు. 'సీఎం రేవంత్ రెడ్డి చార్టర్డ్ ఫ్లైట్లలో ఢిల్లీకి వెళుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనల ఖర్చు ఎంతని ప్రశ్నించారు. తనకు కాన్వాయ్ అక్కర్లేదని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి.. అయన కాన్వాయ్ హైదరాబాద్ నగరంలో వెళుతుంటే ట్రాఫిక్ జామ్ అవుతున్నదని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. 'మేం పాలనను వికేంద్రీకరించాలని కోరుకున్నాం. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన పేరుతో కేంద్రీకరణ కోరుకుంటున్నది. ప్రజా దర్బార్ ఒక రోజు మురిపమే. సీఎం రేవంత్ రెడ్డి ఒక్కరోజే ప్రజా దర్బార్‌కు వచ్చారు. రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చెప్పిన బాటనే



కోరుకుంటున్నారు' అని అన్నారు.

'ప్రతి రోజూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబంపై ఏడ్చే సీఎం రేవంత్ రెడ్డి.. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీలో 22 కుటుంబాలకు పార్టీ టికెట్లు ఇచ్చారు. అటువంటప్పు కాంగ్రెస్ పార్టీది కుటుంబ పాలన కాదా?' అని ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో సీఎం రేవంత్ రెడ్డి 'యూటర్న్ సీఎం' అని రాష్ట్ర ప్రజలంతా అంటున్నారని అన్నారు. ప్రభుత్వ హామీలపై 100 రోజుల తర్వాత ప్రజా క్షేత్రంలో ఖచ్చితంగా నిలదీస్తాం అని కవిత స్పష్టం చేశారు. కాంగ్రెస్‌పార్టీ ఇప్పటికైనా తప్పులు తెలుసుకోవాలన్నారు. అమరవీరులకు సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రూ. 500 గ్యాస్ పథకం ప్రారంభ కార్యక్రమానికి ప్రియాంక గాంధీని పిలుస్తామని అంటున్నారని, ప్రభుత్వ కార్యక్రమానికి ప్రియాంక గాంధీని ఏ హోదాలో పిలుస్తారని ప్రశ్నించారు. కనీసం సర్పంచ్‌గానైనా గెలిచారా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ కార్యక్రమానికి ప్రియాంక గాంధీని పిలిస్తే నల్ల బెలూన్లతో నిరసన తెలుపుతామని కవిత స్పష్టం చేశారు. కుటుంబ పాలన అని కేసీఆర్‌పై ఏడ్చిన కాంగ్రెస్ 22 కుటుంబాలకు టికెట్ ఇచ్చిందని కవిత ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి నోటా ఇప్పటి వరకు జై తెలంగాణ అన్న మాట రాలేదని, అమరులకు కనీసం నివాళులు కూడా అర్పించలేదన్నారు. అమర జ్యోతి వద్దకు వెళ్ళే తీరిక కూడా లేదని విమర్శించారు. పూలే విగ్రహాన్ని అసెంబ్లీలో పెడతారా లేదా? అని ప్రశ్నించారు. బీసీ జనగణన చేయకుండా బీసీలకు రిజర్వేషన్లు ఎలా ఇస్తారన్నారు. ఇప్పటి వరకు మీరు చేసిన నియామకాల్లో ఎస్సీ, బీసీల వాట ఎంత అని నిలదీశారు. అందరినీ పిలిచినట్లే కంచ ఐలయ్యను తమ రౌండ్ టేబుల్ సమావేశానికి పిలిచామని కవిత అన్నారు. సీఎం దగ్గర మార్కులు కొట్టేయడానికి కంచ ఐలయ్య అలా మాట్లాడారని అన్నారు. అసెంబ్లీలో పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా చేస్తామని కవిత స్పష్టం చేశారు. ఇకపోతే గత అరవై రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని కవిత అన్నారు. ముఖ్యమంత్రి నోట ఇప్పటివరకూ జై సోనియమ్మ అనే తప్ప జై తెలంగాణా అని ఒక్కసారి కూడా రాలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ సభల కోసం ప్రభుత్వ నిధులను ఖర్చు చేస్తున్నారని, ప్రభుత్వ కార్యక్రమాలకు పార్టీ నేతలను ఆహ్వానిస్తున్నారని ఇది ఎంతవరకూ సమంజసమని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి సోదరులు జిల్లా సమీక్షా సమావేశాల్లో ఏ హోదాతో పాల్గొంటున్నారని ప్రశ్నించారు. అసెంబ్లీలో జ్యోతీరావు ఫూలే విగ్రహాన్ని పెడతారా పెట్టరా ముఖ్యమంత్రి తేల్చి చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి తరచూ ఢిల్లీకి ప్రత్యేక విమానాల్లో వెళ్తున్నారని, వీటిని డబ్బులు ఎక్కడినుంచి వస్తున్నాయో చెప్పాలని కవిత ప్రశ్నించారు.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022, RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.